

16వ పేజీలో...

## వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి సీతక్క అధికారులకు ఆదేశాలు


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

మంగళవారం 11, జూన్ 2024 16 పేజీలు


# ఈ దిగుమతులకు.. హేతుబద్ధత ఉన్నదా?



- 78లక్షల పామాయిల్ విత్తనాల నేపథ్యాన్ని గమనించాలి
- అత్యల్ప కాలపరిమితి డెలివరి దేనికి సంకేతం
- గతంలో రెండేళ్లు పట్టేది కదా
- ప్రక్రియలో వేగం పెరిగినా నాణ్యత మాటేమిటి
- వ్యవస్థని దార్లో పెట్టేందుకు కొత్త ఎండి కసరత్తు
- అక్రమాలను సహించబోనంటూ హెచ్చరికలు

అశ్వారావుపేట-ప్రభాతవార్త : తెలంగాణా ఆయిల్‌ఫెడ్ విభాగం విదేశాలనుంచి దిగుమతి చేసుకున్న ఆయిల్‌పాం సీడ్‌లింగ్స్(విత్తనాలు) నేపధ్యం ఆలోచింపచేసేదిగా ఉంది. 2021-2022, 2022-2023 ఆర్థిక సంవత్సరాల్లో ఏకంగా 78లక్షల47వేల500 మొలకల్ని మనం వివిధ దేశాలనుంచి తెచ్చుకున్నాం. ఇందుకుగానూ గరిష్ఠంగా రూ.100 కోట్ల దాకా ఖర్చయినట్లు తెలుస్తుండగా, దీన్ని ఫెడరేషన్ వారు ఎక్కడా ధృవీకరిం చలేదు. ఇంతకీ చెప్పొచ్చేదేంటంటే స్ప్రౌట్స్ కోసం మనమెలాగూ విదేశాల మీదనే ఆధారపడాలి. ఐతే మనకు ఎన్ని లక్షలు అవసరమో, వాటిని ఏయే దేశాలు సరఫరా చేయగలవో, ఇందులో నాణ్యత ప్రాధాన్యతగా మనం ఆర్డర్లివ్వడం, ఆమేరకు ఆ దేశాలు మనకు సరుకు డెలివరీ ఇవ్వడం ఈ ప్రాసెస్ అంతాకూడా గరిష్ఠంగా ఏణ్ణార్థం నుంచి రెండేళ్ళ సమయం తీసుకునేది. 2012 లో ఫెడరేషన్ సీడ్‌లింగ్స్ కోసం ఆర్డరిస్తే మనకు 2014లో వాళ్ళు డెలివరీ ఇచ్చిన ఉదాహరణ కళ్ళముందు కదలాడుతున్నది.


వివరాలు 16 లో..


# తప్పిన ముప్పు

**మావోయిస్టులు అమర్చిన బూబీట్రాప్స్ వెలికితీత**

- మావోల దుశ్చర్యల వలన ఇబ్బందులకు గురవుతున్న సామాన్య ప్రజలు
- ఓఎస్డీ సాయిమనోహర్, ఏఎస్పీ పరితోష్ పంకజ్

చర్ల/కొత్తగూడెం క్రైం, ప్రభాతవార్త : తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులోని అటవీ ప్రాంతాల్లో భద్రతా బలగాలను హతమార్చడమే లక్ష్యంగా చేసుకుని ఆదివాసీలు సంచరించే ప్రదేశాల్లో అమర్చిన బూబీట్రాప్స్‌ను పోలీసులు వెలికి తీసారు. చర్ల మండంలోని పూసుగుప్ప అటవీ ప్రాంతం, తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల సరిహద్దుగా గల ప్రాంతాలలో చర్ల పోలీసుల ఆధ్వర్యంలో భద్రాద్రికొత్తగూడెం స్పెషల్ పార్టీ ఛత్తీస్‌ఘడ్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్ బలగాలు సంయుక్తంగా సోమవారం ఏరియా డామినేషన్ చేపట్టారు. ఏరియా




2 లో..


# సింగరేణిలో అధికారుల బదిలీలు





8 లో..


కొత్తగూడెం సింగరేణి, జూన్10 – ప్రభాతవార్త: సింగరేణిలో పలువురు అధికారులను బదిలీ చేయడంతో పాటు అడిషినల్ జనరల్‌మేనేజర్ (ఏజీఎం)లకు జనరల్ మేనేజర్‌లు (జీఎం)గా పదోన్నతులను కల్పిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయి. పర్సనల్ డిపార్టుమెంట్‌లో ఏజీఎంలుగా బాద్యతలను నిర్వహిస్తున్న శ్యాముల్ సుధాకర్, బెర్నెడెట్ నికోలస్‌లకు జీఎంలుగా పదోన్నతులను కల్పించారు. వీరిని డైరెక్టర్ (పా) శ్రీనివాస్‌కు రిపోర్టు చేయాల్సిందిగా తెలిపారు.

## గ్రీవెన్స్‌డే దరఖాస్తులపై సత్వర పరిష్కార చర్యలు చూపాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్యప్రసాద్




16వ పేజీలో...


# గోదావరిలో మునిగి ఇద్దరు మృతి

అశ్వారావుపేటలో విషాదం






3వ పేజీలో...

# తప్పిన ముప్పు

**(మొదటి పేజీ తరువాయి..)**

డామినేషన్ ఆపరేషన్‌లో పోలీసులను హతమార్చడమే లక్ష్యంగా చేసుకుని నిషేధిత సీపీఐ మావోయిస్టులు సరిహద్దు ప్రాంతాల్లోని ఆదివాసీలు వారికి సంబంధించిన జంతువులు సంచరించే ప్రదేశాలలో అమర్చిన 70 బూబీట్రాప్స్‌ను గుర్తించారు. మావోయిస్టులు గుంతలు తవ్వి ఏర్పాటు చేసిన 70 బూబీ ట్రాప్స్ నుంచి 4396 పదునైన ఇనుప కడ్డీలను తొలగించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ నాయకులు, ఆదివాసీలకు మంచి చేస్తున్నామని చెబుతూ వారి ప్రాణాలకు ముప్పు వాటిల్లేలా ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడటం దురదృష్టకరమని అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టీ.సాయిమనోహర్ భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ సంయుక్తంగా ఒక ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో నివసించే అమాయకపు ఆదివాసీ ప్రజలు మావోయిస్టుల దుశ్చర్యల వలన నిత్యం బిక్కు బిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ఆదివాసీలు, జంతువులు సంచరించే ప్రాంతాలలో వారు అమర్చిన ఐఈడీలు, బూబీట్రాప్స్ వలన ఇప్పటికే చాలా మంది



ప్రాణాలను కోల్పోవడం, తీవ్రంగా గాయాలపాలవ్వడం జరుగుతుందని అన్నారు. కావున సరిహద్దు ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇటీవల ములుగు జిల్లా వెంకటాపురం ఏరియాలోని జగన్నాధపురం గ్రామానికి చెందిన ఇల్లందుల ఏసు అనే వ్యక్తి మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి మరణించడం జరిగిందని, ఆదివాసీల కోసమే మా పోరాటం అంటూ నీతులు వల్లించే మావోయిస్టు నాయకులు వ్యవసాయ రీత్యా అటవీ ఉత్పత్తుల సేకరణలో భాగంగా సంచరించే ఆదివాసీలకు తీవ్ర నష్టం కలిగేలా చేస్తున్నారన్నారు. సరిహద్దు ప్రాంతాలలో నివసించే ఆదివాసీ ప్రజలకు జరిగే నష్టానికి పూర్తి బాధ్యత మావోయిస్టు పార్టీ వహించాలని అన్నారు. తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్



రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజల సంక్షేమం అభివృద్ధి కొరకు జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ సారథ్యంలో పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారని తెలిపారు. అభివృద్ధి నిరోధకులుగా మారిన నిషేధిత మావోయిస్టులకు ఎవ్వరూ సహకరించవద్దని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.

# లిఫ్టుల నిర్వహణలో రైతులపై భారం తగ్గిస్తాం



-గత ప్రభుత్వం లిఫ్ట్ ఇరిగేషన్‌లను నిర్వీర్యం చేసింది

-సాగర్ ఎడమ కాలువపై ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్‌లు పూర్తిస్థాయి సామర్థ్యంతో పని చేయాలి

-నీటిపారుదల శాఖ అధికారులు పనితీరు మెరుగుపరచుకోవాలి

-జూలై మొదటి తేదీ నాటికి లిఫ్ట్ ఇరిగేషన్లన్నీ వినియోగంలోకి తేవాలి

-లిఫ్ట్ ఇరిగేషన్‌లను రైతులు చైతన్యవంతంతో నిర్వహించుకోవాలి

-లిఫ్ట్ ఇరిగేషన్‌ల కింద చివరి ఎకరం భూమికి నీరు అందించడమే లక్ష్యం

-భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్

**కోదాడ ప్రభాతవార్త:**

సాగర్ ఎడమ కాలువపై ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్‌లను స్థాయి సమర్థ్యంతో పనిచేయడమే తన లక్ష్యమని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం పట్టణంలోని గుడిబండ రోడ్డులో గల గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్‌లో సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ పని తీరుపై జిల్లా కలెక్టర్ అధికారులతో రైతుల సమక్షంలో ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. సాగర్ ఎడమ కాలువపై ముజుర్నాగర్ నియోజకవర్గంలో 35 లిఫ్టులు కోదాడ నియోజకవర్గంలో 19 లిఫ్టులు ఉన్నాయన్నారు. వీటిలో పూర్తిస్థాయిలో పనిచేసే పాక్షికంగా పనిచేసే పూర్తిగా పని చేయని లిఫ్టుల వివరాలను నీటిపారుదల శాఖ అధికారులతో ఎల్ఈడీ స్క్రీన్‌పై గణాంకాలను అడిగి తెలుసుకున్నారు. సగానికి పైగా లిఫ్టులు సామర్థ్యానికి అనుగుణంగా పనిచేయకపోవడంపై అధికారులను కారణాలు తెలియజేయాలని సమావేశంలో ఆదేశించారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఈ దుస్థితి ఏర్పడిందని విమర్శించారు. అధికారులు పనితీరు మెరుగు పరుచుకోవాలని సూచించారు. సమస్య లను తన దృష్టికి తేవాలని లిఫ్టులు పూర్తి సామర్థ్యంతో పనిచేసేందుకు ప్రభుత్వం పక్షాన చర్యలు చేపడతామన్నారు. లిఫ్ట్ రిగేషన్ల నిర్వహణలో రైతులపై భారం తగ్గించేందుకు లిఫ్టులపై సాంకేతిక సిబ్బంది ఎలక్ట్రీషన్ ఆపరేటర్ వాచ్మెన్



ఫిట్టర్ పోస్టులను ఔట్సోర్సింగ్ పద్ధతిలో నియమిస్తామనానరు. వీరికి ప్రభుత్వమే వేతనాలు ఇస్తుందని చెప్పారు. అర్హతలను బట్టి అధికారులు లిఫ్ట్ కమిటీలు గతంలో పనిచేసిన వారినా లేదా కొత్త వారిని తీసుకోవాలా అన్న నిర్ణయం వారికే ఇస్తున్నామన్నారు. గతంలో సాగర్ ఎడమ కాలువ డిజైన్‌లో భాగంగా ఎడమ కాలువపై లిఫ్టులు లేవని, తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నాటి కలెక్టర్ మనోహర్ ప్రసాద్‌తో కలిసి కృష్ణా నది ఒడ్డున్న ఉన్న గ్రామాలకు ఆర్టీసీ బస్సులో పర్యటించి లిఫ్టుల నిర్మాణానికి ఎంతో శ్రమించామన్నారు. మేజర్ ప్రాజెక్టుల నిర్మాణానికి కోట్ల రూపాయల ఖర్చవుతుందని, చిన్న లిఫ్టుల కింద ఆరు లక్షల ఎకరాల భూమి సాగు అవుతుందని, వీటి పనితీరు మెరుగుపరిచేందుకు రైతులు, అధికారులు సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు. మొత్తం 34 లక్షల 460 ఎకరాలలో సాగునీరు అందాల్సి ఉండగా 25 లక్షల లోపు భూమికే నీరు అందుతుందని, ఈ విషయంపై సమీక్షలో పరిష్కారం కనుగొనాలన్నారు. జూలై మొదటి తేదీ నాటికి లిఫ్టులన్నీ పూర్తి స్థాయిలో పని చేయాలన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ సమయంలో సాగయ్యే విధంగా చేయడమే ఈ సమీక్ష యొక్క ప్రధాన ఉద్దేశం అన్నారు. ఈ సందర్భంగా మూసి, పాలేరు వాగులపై ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్‌ల వనితీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. చంద్రాల, రేపల్లె, అడ్లూరు, పొనుగోడు, వెలిదండరాయినిగూడెం, మర్రిగూడెం, రెడ్లకుంట లిఫ్ట్ ఇరిగేషన్‌లపై ఉన్న సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్నారు. కొత్త లిఫ్ట్ ఇరిగేషన్లకు నీటి వనరులను బట్టి రైతులు సహకరిస్తే తప్పకుండా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. చెరువులు ఆక్రమిస్తున్నట్లు వార్తలు అందుతున్నాయని, ఎవరైనా చెరువులు ఆక్రమిస్తే కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. తిరిగి మళ్ళీ సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ వెంకట్రావు మాట్లాడుతూ.. మంత్రి ఆదేశాల మేరకు ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే పద్మావతి, చీఫ్ ఇంజనీర్ నాగేశ్వరరావు, హుజూర్ నగర్ ఎస్ఈ నర్సింహారావు, ఈఈలు సత్యనారాయణ, శ్రీనివాసరావు, ఆర్డీఓలు, మాజీ ఎమ్మెల్యే చందర్ రావు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు, రెవెన్యూ నీటిపారుదల, ఐసిడిఎస్ అధికారులు పాల్గొన్నారు.

## విద్యాక్షేత్రను ప్రారంభించిన మేయర్

**కార్పొరేషన్, జూన్ 10, ప్రభాతవార్త:**

నగరంలో స్కూల్ సెక్రటరీ కరస్పాండెంట్ జి.సౌభాగ్య టీం ఆధ్వర్యంలో మమత హాస్పిటల్ రోడ్డు శ్రీనగర్ కాలనీ నందు నూతనంగా ఏర్పాటు చేసిన విద్యాక్షేత్ర మోడ్రన్ ట్రెండ్ సెట్టింగ్ స్కూల్ విత్ ఎక్సెల్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ ప్రారంభించారు. మొదటగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించి బ్రోచర్ విడుదల చేశారు. స్కూల్ ప్రాంగణంలో మేయర్ హరితహారం కార్యక్రమం చేపట్టి మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో 14వ డివిజన్ కార్పొరేటర్ కూరాకుల వలరాజు, 54వ డివిజన్ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేందర్, ఆళ్ల అంజిరెడ్డి, మోతుకూరి నారాయణరావు, వివిధ విద్యాసంస్థల యాజమాన్యం నగర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

**నడిగూడెం,జూన్10, ప్రభాతవార్త ::**



మండలంలోని రామాపురం, ఎకలాస్కాన్‌పేట గ్రామాలలో సోమవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీలు చేపట్టారు. ఎంపీపీ యాపాకుల జ్యోతిమధుబాబు మాట్లాడుతూ ... ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నందున వినియోగించుకోవాలని అన్నారు. క్వాలిఫైడ్ టీచర్స్ విద్యాబోధన చేస్తున్నారని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలన్నారు. దుస్తులు, పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఎకలాస్కాన్‌పేటలో నిర్వహించిన బడిబాటలో ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో దుర్గాప్రసాద్, పంచాయతీ కార్యదర్శి కళావతి, ప్రధానోపాధ్యాయులు గోపిరెడ్డి, ఉపాధ్యాయులు కవిత, నందిగామ రామారావు, కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి

**నడిగూడెం,జూన్10, ప్రభాతవార్త ::**



విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆ సంఘం నాయకులు సోమవారం రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి విన్నవించారు. ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్‌లకు ఉచిత వైద్యం, ఆరోగ్య పథకం అమలు చేయాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావిళ్ళ సీతారామయ్య కోరారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగుల సంఘానికి గుర్తింపు ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. నూతన పీఆర్సీ అమలు చేయాలన్నారు. పెన్షనర్‌లకు కమ్యూటేషన్ కాలాన్ని 12 సంవత్సరాలకు తగ్గించాలన్నారు. సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు నాగిరెడ్డి సుదర్శన్‌రెడ్డి, రాంబాబు, వేనేపల్లి శ్రీనివాసరావు, నర్సయ్య, ఖలీల్, అహ్మద్, అప్పారావు, గడ్డం నర్సయ్య, ఒరుగంటి సత్యనారాయణ, జార్జ్, సత్తయ్య, బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ డైరెక్టర్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**అనంతగిరి ప్రభాతవార్త :**

అనంతగిరి మండలం బొజ్జగూడెం తండ గ్రామానికి చెందిన అనంతగిరి సొసైటీ డైరెక్టర్ గుగులోతు రాము గత 20 రోజుల క్రితం లారీ ప్రమాదం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకొని సోమవారం కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ప్రమాదం ఎలా జరిగిందని తెలుసుకొని రాముకు పరామర్శించారు. ఆయన వెంట గుగులోతు శ్రీనివాస్, దారావతు హుస్సేన్ నాయక్, గుగులోతు రామారావు, సైదులు, రామకృష్ణ, వసరాం, భూక్యా సింగు, బానోతు సక్రు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్‌కు ఇచ్చిన చెరువులను శుభ్రం చేయించండి

**కబ్జాలకు గురైన చెరువులను సర్వే చేయండి**

**ఐబి శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష**

*సత్తుపల్లి, జూన్ 10, ప్రభాతవార్త:*



సత్తుపల్లి నియోజకవర్గంలోని పలు మండలాల నుండి చెరువుల్లో మట్టిని నేషనల్ హైవే అథారిటీస్ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఐ) వారిచే గ్రీన్‌ఫీల్ హైవే రోడ్డు పనులకు గుత్తేదారు అనుమతులు తీసుకొని అట్టి చెరువుల్లో పెద్ద పెద్ద గోతులు తవ్వి మట్టిని తీసుకెళ్లిన చెరువులను శుభ్రం చేసి రైతులకు అప్పగించాలని నీటి పారుదలశాఖ అధికారులకు,గుత్తేదారు ఏజెంట్లకు ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్‌లు సూచించారు. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఐబి అధికారులు, గ్రీన్ ఫీల్డ్ గుత్తేదారు ఏజెంట్లతో సమీక్షా సమావేశం జరిపిన ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ పై విధంగా అన్నారు. ఖమ్మం టూ ఆంధ్రాలోని దేవరపల్లి వరకు 163 కి. మీటర్ల దూరం పచ్చటి పొలాల మధ్య నిర్మించి గ్రీన్ ఫీల్డ్ హైవే పనుల కోసం సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి మండలాల్లోని 11 చెరువుల్లో లక్షా 68 వేల 324 క్యూబిక్ మీటర్ల మట్టి అవసరమని గ్రీన్ ఫీల్డ్ హైవే గుత్తేదారు అనుతులు తీసుకున్నారు.

పై మండలాల్లోని చెరువుల్లో అనుమతుల మేరకు నీటి పారుదలశాఖ నిబంధనలు 2లేదా 3 అడుగుల లోతు తవ్వుకొని మట్టి తీయాలని ఐబిశాఖ అధికారులు అనుమతులు ఇచ్చి ఉన్నారు. కానీ గుత్తేదారు నిబంధనలకు విరుద్ధంగా పెద్ద పెద్ద గోతులు తవ్వి మట్టి తీసుకెళ్లి గోతులు సరిగ్గా పూడ్చలేదని ఆయా మండలాల్లోని రైతుల నుండి ఎమ్మెల్యేకు ఫిర్యాదులు వెళ్లాయి. వీటిని దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే డా. రాఘమయి రైతులకు జీవనాధారమైన చెరువులు గతంలో ఎలా ఉన్నాయో అదే తరహాలో ఉండే విధంగా సంబంధితశాఖ అధికారులు చర్యలు తీసుకొని వర్షాకాలం లోగా చెరువులను రైతులకు అప్పగించాలని ఐబి, గుత్తేదారు ఏ జెంట్లకు ఆమె ఆదేశించారు. చెరువుల్లో తీసిన గోతులు పూడ్చకుండా రైతులను ఇబ్బంది పెడితే వారి ఆగ్రహానికి మనమంతా గురి కావాల్సి వస్తుందని, అలాంటి పరిస్థితులు రాకుండా చూడాలని ఆమె కోరారు.

కబ్జాలకు గురైన చెరువులను సర్వే చేయండి :- సత్తుపల్లి మరియు మండలంలోని పలు గ్రామాల్లోని చెరువులే కాకుండా నియోజకవర్గంలోని పలు గ్రామాల్లోని చెరువులను దర్జాగా కబ్జా చేసుకొని అనుభవిస్తున్న వాటిని సర్వే చేసి ఆక్రమణదారులను తొలగించాలని ఐబిశాఖ అధికారులను ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ కోరారు. చెరువులు అక్రమణలకు గురైనాయని ఆయా గ్రామాల నుండి వచ్చిన ఫిర్యాదుల మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఐబి అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. సత్తుపల్లి వేశ్యకాంతల చెరువు, తామర చెరువు, బేతుపల్లి చెరువు, ఎస్ఎస్ఎస్ పాలెంలో చెరువు, తుంబూరు పెద్ద చెరువు, కాకర్లపల్లి చెరువు తదితర వాటితో పాటు వేంసూరు మండల, పెనుబల్లి మండలంలో పలు చెరువులు అక్రమణలకు గురైనట్లు రైతులు పిర్యాధు చేశారు. పై చెరువులను వాటి పూర్వ విస్తీర్ణం ఎంత అనే విషయంపై సర్వే చేసి సరిహద్దులు గుర్తించి కబ్జా దారులను తొలగించాలని ఐబి శాఖ అధికారులను ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ కోరారు. ఈ సమీక్షలో ఐబి ఈఈ శ్రీనివాసరెడ్డి, సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి డీఈలు వెంకటేశ్వరరావు, మరియన్న, రామారావులు, గ్రీన్ ఫీల్డ్ గుత్తేదారు ఏజెంట్లు పాల్గొన్నారు.

# గోదావరిలో మునిగి ఇద్దరు మృతి

## అశ్వారావుపేటలో విషాదం

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*









అశ్వారావుపేట వాసులు గోదావరిలో స్నానానికి వెళ్ళి ప్రమాదవశాత్తు మునిగి మరణించిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. పట్టణంలోని చిన్నంశెట్టిబజార్‌కు చెందిన 15 మంది ఎపిలోని వేలేరుపాడు మండలం కట్కూరు గ్రామంలో గల శివాలయం దర్శనానికి వెళ్ళారు. ఈ క్రమంలో ఆలయం వద్ద గల గోదావరి నదిలోకి స్నానానికి వెళ్ళిన క్రమంలో ప్రమాదవశాత్తు అల్లంశెటి ట నాగమణి(45), అల్లంశెట్టి తేజ శ్రీనివాసరావు(23)లు నీటిలో గల్లంతయ్యారు. గమనించిన తోటివారు గగ్గోలు పెట్టగా గజ ఈతగాళ్ళు వారి కోసం గాలించారు. కొంత సేపు తరువాత ఇరువురిని విగతజీవులుగా గట్టుపైకి తీసుకువచ్చారు. ఒకే కుటుంబానికి చెందిన తల్లి, కొడుకు మరణించడంతో కుటుంబంలో విషాదం అలముకుంది. నాగమణి అశ్వారావుపేటలో బత్తాయి జ్యూస్ వ్యాపారం చేస్తుండగా, శ్రీనివాసరావు కిరాణా దుకాణంలో పనిచేస్తున్నారు.

## కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

కల్తీ విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని భువనగిరి ఏడిఏ దేవ్ సింగ్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలంలోని మాదాపూర్, తుర్కపల్లి, ఇబ్రహీంపూర్, దత్తాయిపల్లి గ్రామాల్లో విత్తన స్క్వాడ్ టీం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తుర్కపల్లి, వలిగొండ, పోచంపల్లి వ వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహించారు. విత్తన కొనుగోలు ఎంఎస్‌పి ధర మించకూడదని, కొనుగోలు చేసిన రైతులకు బిల్లు తప్పనిసరిగా అందజేయాలని, విత్తన డీలర్లను ఆదేశించారు. విత్తన విక్రయ వివరాలు కలిగిన రిజిస్టర్ అప్డేట్‌లో ఉంచాలని సూచించారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

*పాల్వంచ క్రైం, జూన్ 10 - ప్రభాతవార్త:*

మండలంలోని కేశవాపురం గ్రామానికి చెందిన ఆంగోత్ వాల్యా గత కొంత కాలంగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎన్ని ఆస్పత్రులు తిరిగినా నయం కాకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురయ్యేవాడు. శనివారం రాత్రి కుమారుడు రమేష్ పొలం నుంచి ఇంటికి రాగా తన తండ్రి కనిపించకపోవడంతో ఇంట్లో విచారించాడు. వెంటనే పొలానికి వెళ్లగా గడ్డి మందు తాగి ఉన్నాడు. వెంటనే పాల్వంచ, అక్కడి నుంచి కొత్తగూడెం, మెరుగైన వైద్యం కోసం ఖమ్మంకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుమారుడు రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నేరాలు-దారుణాలు

## రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తే కేసులు పెడతాం



*వైరా, జూన్10,ప్రభాతవార్త:*

తల్లాడ మండల కేంద్రంలో పోలీస్ చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీల్లో ఖమ్మం నుంచి కాకినాడకు అక్రమంగా రేషన్ బియ్యం లారీలో తరలిస్తున్న లారీని తల్లాడలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ అధికారులు, తల్లాడ ఎస్సై బి.కొండలరావు సంయుక్తంగా దాడి చేసి స్థానిక రింగు రోడ్డు సెంటర్‌లో పట్టుకున్నారు. లారీలోని 250 క్వింటాళ్ళ రేషన్ బియ్యాన్ని, లారీని స్వాధీనం చేసుకొని పౌరసరఫరాల శాఖ అధికారులకు అప్పగించారు. జగ్గయ్యపేటకు చెందిన లారీ డ్రైవర్ బి.రామును అదుపులోకి తీసుకున్నారు. లారీలో పట్టుకున్న రేషన్ బియ్యాన్ని సివిల్‌సప్లై అధికారులకు అందజేయడంతో వైరా మార్కెట్ గౌడాన్‌లోని ఎంఎల్ఎస్ పాయింట్లలో దిగుమతి చేసి కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్‌సప్లై డిటి రామ్‌చంద్రరావు, ఆర్ఐ కిరణ్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే కేసులు నమోదు చేస్తామని సివిల్‌సప్లై అధికారులు హెచ్చరించారు.

## ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డిని కలిసిన పీవీచారి

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 10 :*



భువనగిరి ఎంపీ శ్యామల కిరణ్‌కుమార్‌రెడ్డిని మణుగూరుకు చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ పీవీచారి సోమవారం కలిశారు. ఇటీవల భువనగిరి పార్లమెంట్ సభ్యునిగా భారీ మెజార్టీతో విజయం సాధించిన శ్యామల కిరణ్‌కుమార్‌రెడ్డిని ఆయన నివాసగృహంలో పీవీ.చారి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహం లభ్యం

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలో శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం సమీపంలో గల అన్నదాన సత్రం వద్ద ఓ వృద్ధుడి మృతదేహం లభ్యమైంది. వివరాలలోకి వెళితే .. అన్నదానసత్రం వద్ద వృద్ధుడు మృతిచెంది ఉండటాన్ని గమనించిన స్థానికులు పట్టణ పోలీసులకు సమాచారం అందించగా సంఘటన ప్రదేశానికి చేరుకున్న ఎస్సై విజయలక్ష్మి మృతదేహాన్ని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికు తరలించారు.

మృతుడు నలుపు రంగు ప్యాంటు, లేత ఆకుపచ్చ, తెలుగు రంగు బనియన్ ధరించి ఉన్నడని, వయస్సు సుమారు 50పైన ఉంటుందని తెలియజేశారు. మృతుడికి చెందిన కుటుంబసభ్యులు, తెలిసిన వాళ్ళు ఫోన్ నెంబర్ 8712682160 లేదా పట్టణ పోలీసు స్టేషన్‌ను సంప్రదిం చాలని సూచించారు.

**బ్యాగుతో పాటు చెక్ బుక్కు పోయినది**

నేను అనగా రాయపాటి సుశ్మీత, తండ్రి : వెంకటేశ్వర్లు, నివాసం : ఏన్కూరు మండలం, తూతక్ లింగన్నపేట గ్రామ నివాసిని.నేను బిల్లుపాడు నుండి బైక్‌పై తల్లాడ వస్తుండగా మార్గ మధ్యలో నా బ్యాగుతో పాటు చెక్ బుక్కు జారిపోయినది. చెక్కు నెం. 604014 నుండి 604025 వరకు ఉన్న చెక్ బుక్కు పోయినది. దొరికిన వారు 9391127206కు ఫోన్ చేస్తే వారికి పారితోషకం ఇవ్వబడును.




# వేతనాలు చెల్లించాలని సమ్మెకు దిగిన కార్మికులు

-తక్షణమే ఒక నెల జీతం మంజూరు చేసిన ఐటిడిఏ పీవో

-వేతనాలు చెల్లించేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే, ఆసుపత్రి చైర్మన్ హామీ

-హామీతో సమ్మె తాత్కాలిక విరమణ

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

భద్రాచలం ఏరియా ఆసుపత్రి నందు శానిటేషన్, సెక్యూరిటీ గార్డ్, ఇంటెన్సివ్ కేర్ యూనిట్స్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న 4 నెలల వేతనాలు వెంటనే మంజూరు చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి సోమవారం సమ్మె చేపట్టారు. సమ్మె శిబిరాన్ని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏ.జే.రమేష్ ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. కార్మికుల ఆకలి బాధలు ప్రభుత్వానికి పట్టడం లేదని



అన్నారు. ప్రతి నెల 7వ తేదీ లోపు కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని జీవోలోఉన్నప్పటికి సదరు కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు చెల్లించడం లేదని, పీఎఫ్ ఈఎస్ఐలకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు కార్మికులకు తెలియ చెప్పాల్సి ఉన్నప్పటికి అలా చేయడం లేదని అన్నారు. కార్మికులకు రూ.15,600లు ఇవ్వాలని జీవోలో ఉన్నప్పటికి కేవలం రూ.11వేలు మాత్రమే ఇస్తున్నారని, చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న కార్మికులకు జీతాలు సక్రమంగా ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్టులో చేర్చి కాంట్రాక్ట్ రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమ్మెతో శానిటేషన్ పనులు స్థంభించడంతో స్పందించిన హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.ముదిగొండ రామకృష్ణ చొరవతో ఐటిడిఏ పీవో ఒక నెల వేతనం తక్షణమే మంజూరు చేయడం జరిగిందని, హాస్పిటల్ చైర్మన్ భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు సమ్మె శిబిరానికి వచ్చి మిగతా రెండు నెలల పెండింగ్ వేతనాలు పది రోజుల్లో చెల్లించేందుకు కృషి చేస్తామని, కాంట్రాక్టర్‌ను పిలిపించి కార్మికులు, సీఐటీయూ నాయకులు సమక్షంలో ఈఎస్ఐ, పీఎఫ్ ఇతర సమస్యలపై చర్చిస్తామని హామీ ఇవ్వడంతో సమ్మెను తాత్కాలికంగా విరమించారు. ఇచ్చిన హామీలను 10 రోజులలో అమలు చేయకుంటే తిరిగి సమ్మె కొనసాగిస్తామని సీఐటీయూ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీయం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, సీఐటీయూ నాయకులు బండారు శరత్‌బాబు, పీ.సంతోష్‌కుమార్, జీ.లక్ష్మీకాంత్, భూపేంద్ర, రమాదేవి, కృష్ణభవాని, సుల్తానా, శ్రీకాంత్, పెద్ద రమణ, తదితరులు పాల్గొన్నారు. సంఘీభావం తెలియజేసిన వారిలో ఐద్వా పట్టణ కార్యదర్శి డీ.లక్ష్మీ, పట్టణ ఆఫీస్ బేరర్స్ ఎన్.లీలావతి, జీ.రాధా, పట్టణ కమిటీ సభ్యులు కనకశ్రీ, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ తహసిల్దార్ (సీఎస్ ఎన్‌ఫోర్స్‌మెంట్)గా భూక్యా శ్రీరామ్

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం డిప్యూటీ తహసిల్దార్ (సివిల్ సప్లై ఎన్‌ఫోర్స్‌మెంట్)గా భూక్యా శ్రీరామ్‌ను నియమిస్తున్నట్లు అడిషనల్ కలెక్టర్ (సివిల్‌సప్లై ఎన్‌ఫోర్స్‌మెంట్) డీ.వేణుగోపాల్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. గత డిప్యూటీ తహసిల్దార్‌గా విధులు నిర్వహించిన కస్తాల వెంకటేశ్వరరావు పదవి విరమణ చేపట్టడంతో, భద్రాచలంలో సివిల్‌సప్లై రెవెన్యూ ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న భూక్యా శ్రీరామ్‌ను ఇంచార్జ్ డిప్యూటీ తహసిల్దార్ (సివిల్‌సప్లై ఎన్‌ఫోర్స్‌మెంట్)గా అదనపు బాధ్యతలను అప్పగించినట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## రామయ్య సన్నిధిలో జరిగే నిత్యాన్నదాన పథకానికి విరాళం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో జరిగే శ్రీస్వామి వారి నిత్యకళం నిమిత్తం మైక్‌సెట్ కొరకు రూ.1,55,000ల విరాళాన్ని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవికు అందజేశారు. సోమవారం శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా దర్శనానంతరం శ్రీస్వామి వారి కళ్యాణంలో పాల్గొన్నారు. అనంతరం ఈ విరాళాన్ని సమర్పించారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*సారపాక, ప్రభాతవార్త :*

సారపాక మేజర్ గ్రామపంచాయతీ నందు ఉన్నటువంటి సెయింట్



థెరిస్సా హై స్కూల్‌లో చదువుకుని 10వ తరగతి 2002లో పూర్తయిన టువంటి విద్యార్థులు మరలా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకునేందుకు గాను 22 సంవత్సరాల తరువాత పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. చిన్నతనంలో వారు చదివిన పాఠశాల వద్ద అందరూ కలుసుకుని చదివిన పాఠశాలలో కొంత సమయాన్ని గడిపి ఆహ్లాదకర ప్రాంతమైన పాములేరు వద్ద చిన్ననాటి జ్ఞాపకాలను ఒకరితో ఒకరు మాట్లాడుకుంటూ ఆనాటి క్షణాలను గుర్తు తెచ్చుకున్నారు. వారితో చదువుకున్నటువంటి కొంతమంది మిత్రులు అకాల మరణం చెందారని తెలుసుకుని దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ఆవేదన చెందారు. మరలా మనతో చదువుకున్న చిన్ననాటి మిత్రులకు ఎటువంటి ఆపద వచ్చిన మనందనం ఒక అండగా ఉండాలని, వారు కష్టాల్లో ఉంటే సహాయం చేసే విధంగా ఇకపై మన



ప్రణాళిక కొనసాగాలని నిర్ణయం తీసుకున్నారు. అనంతరం ఆటపాటలతో నృత్యాలు చేస్తూ ఒకరికి ఒకరు మిఠాయిలు తినిపించుకుంటూ సంతోషంగా వేడుకలను జరుపుకున్నారు. మరలా సిల్వర్ జూబ్లీ కూడా జరుపుకునేలా ప్రయత్నం చేయాలంటూ ఒకరితో ఒకరు సంభాషణ జరుపుకుని పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని విజయవంతం చేశారు.

## నేత్రపర్వంగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం నేత్రపర్వంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



## అట్లాంటా నగరంలో చేతన్ ఫౌండేషన్ వ్యవస్థాపకునికి అవార్డు

-పుట్టినగడ్డను మరువకుండా పలువురికి చేయూత

*బయ్యారం,జూన్10,ప్రభాతవార్త*

అమెరికాలోని అట్లాంటా నగరంలో జరుగుతున్న ప్రతిష్టాత్మకమైన 18వ ఆటా మహాసభల సందర్భంగా చేతన్ గ్లోబల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వెనిగళ్ల రవికుమార్ ఆట ప్రసిడెంట్ మధు బొమ్మినేని చేతుల మీదుగా అవార్డు అందుకున్నాడు. చేతన్ గ్లోబల్ ఫౌండేషన్ ద్వారా అమెరికా, భారతదేశంతో పాటు ఏడు దేశాల్లో స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. విద్య, వైద్యం, మహిళల సాధికారిత, పర్యావరణ వివిధ కార్యక్రమాలను గుర్తించి ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందించారు. ఈ సందర్భంగా వెనిగళ్ల రవికుమార్ మాట్లాడుతూ ఈ అవార్డును చేతన్ ఫౌండేషన్‌లో అంకితభావంతో పనిచేస్తున్న ప్రతి వాలంటీర్‌కు అంకితం చేస్తున్నట్లు తెలిపారు.

-పుట్టిన గడ్డని మరువక పలువురికి చేయూత:

బయ్యారం మండలానికి చెందిన వెనిగళ్ల జగ్గాప్రసాద్‌రావు-సీతామహాలక్ష్మి దంపతుల కుమారుడు వెనిగళ్ల రవికుమార్ మండలంలోని గంధంపల్లి ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్యభాస్యం పొంది ఉన్నత విద్యను అభ్యసించి అమెరికాలోని పొట్లాండ్‌లో స్థిరపడి వారి భార్య రేణుక, పలువురి ఎన్ఆర్ఐల సహాయంతో పుట్టిన గడ్డకు తమ చేతనైన సహాయం చేయాలనే సంకల్పంతో భారత్‌లోని పేద విద్యార్థులకు, వికలాంగులకు, వృద్ధులకు చేతన్ ఫౌండేషన్ ద్వారా అనేక సహాయ సహకారాలు అందిస్తూ వారికి తోడ్పాటు అందిస్తున్నారు. చేతన్ ఫౌండేషన్ స్థాపించి గత దశాబ్దాల కాలంగా దేశ విదేశాలలో ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రభుత్వ, ప్రజల మన్ననలను పొందుతున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలి

*దుగ్గొండి, జూన్ 10, ప్రభాతవార్త*

ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలని మాత శిశుసంరక్షణ జిల్లా అధికారి డాక్టర్ పద్మశ్రీ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భినీ స్త్రీల పర్యవేక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు బీపీ, షుగర్ రక్తపూత పరీక్షలు నిర్వహించారు. ప్రతి సోమవారం గర్భిణీ స్త్రీలు ఆసుపత్రికి ఎంత మంది వస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. 102 వాహనంలో గర్భిణీ స్త్రీలు ఆసుపత్రికి రావాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయితే ఉచిత వైద్యం రవాణా సౌకర్యం, మందులు, పారితోషికం ప్రభుత్వం అందిస్తుందన్నారు. అనంతరం సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో గర్భిణీ స్త్రీల నమోదు కార్యక్రమం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్‌రాజ్, సీహెచ్‌వో సలోమి, హెచ్ఇవో సాంబయ్య, పిహెచ్ఎన్ మనోజ, స్టాఫ్ నర్సు సబిత, మంజుల, ఫార్మసిస్టు రమణ, యూడిసి రవీందర్, ఏఎన్ఎంలు ప్రేమలత, కోమల, విజయలక్ష్మి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి




పాల్వంచ టౌన్, జూన్ 10 - ప్రభాతవార్త: తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ చీమ శ్రీనివాసరావు కోరారు. జిల్లా కన్వీనర్ ఎండీ మంజూర్ ఆలీ ఆధ్వర్యంలో పాల్వంచలోని అమరవీరుల స్థూపం వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అమరవీరుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా 250 గజాల స్థలం, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు, పింఛన్లు మంజూరు చేయాలని, ఉద్యమకారులకు ఉచిత వైద్యం, బస్ పాస్‌లు, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, అసలైన ఉద్యమకారులను గుర్తించడానికి కమిటీ వేయాలని, ఉద్యమకారుల కోసం సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీపాద సత్యనారాయణ, బరగడి దేవదానం, నిమ్మల రాంబాబు, బొల్ల భాస్కర్, బుడగం నాగేశ్వరరావు, పప్పు సుబ్బారావు, ఇజ్జగాని రవిగౌడ్, కట్టా ఐలయ్య, గొర్ల మోహన్‌రావు, గూడెల్లి యాకయ్య, కలకోటి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్ర పూణేలో జాతీయ సేవా రత్న అవార్డు అందుకున్న కాటారం యువకుడు



కాటారం, జూన్ 10, ప్రభాతవార్త: మహారాష్ట్ర పూణేలో బహుజన సాహిత్య అకాడమీ నిర్వహించిన 4వ వెస్ట్రన్ ఇండియా కాన్ఫరెన్స్ (4వ పశ్చిమ భారతదేశ కాన్ఫరెన్స్) కార్యక్రమంలో కాటారం గ్రామ నివాసి, స్వయంకృషి స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకుడు కొట్టే సతీష్ జాతీయ సేవా రత్న అవార్డును సోమవారం అందుకున్నారు. విదేశాలలో ఉన్నత విద్య, స్వదేశంలో గ్రామీణ అభివృద్ధిలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి సొంత ఊర్లో స్వచ్ఛంద సేవా సంస్థను ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు కొట్టే సతీష్ కి జాతీయ సేవా రత్న అవార్డు ఇవ్వడ జరిగిందని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాటమ్మ తేటే ప్రాణం నాకు చదువులమ్మ ఫేమ్ సింగర్ రాంబాబు చేతుల మీదుగా సతీష్ అవార్డు అందుకోవడ జరిగింది. ఈ అవార్డు అందుకున్న తర్వాత తనమీద ఇంకా బాధ్యత పెరిగిందని కొట్టే సతీష్ తెలియజేశారు.

## 14న మండల సర్వసభ్య సమావేశం

కాటారం, జూన్ 10, ప్రభాతవార్త: ఈ నెల 14 శుక్రవారం కాటారం మండల సర్వసభ్య సమావేశాన్ని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య అధ్యక్షతన ఉదయం 10:30 నిమిషాలకు నిర్వహించడం జరుగుతుందని కాటారం ఎంపిడిఓ అడ్డూరి బాబు సోమవారం ప్రకటన ద్వారా పేర్కొన్నారు. కావున సంబంధిత ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## వాగ్దానాలను నెరవేర్చడంలో పాలకులు విఫలం

దుగ్గొండి, జూన్ 10, ప్రభాతవార్త: ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారని ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ రవిచంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంసిపిఐయు డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజాసాహెబ్ మాట్లాడుతూ గత పాలకులు ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలి ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేయడం మూలంగా అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలు కావడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయిందన్నారు. నాయకులు నాగెల్లి కొమురయ్య, ఎల్లబోయిన రాజు, బత్తిని కుమారస్వామి, పాల్గొన్నారు.

## ఘనంగా సుధాకర్ జన్మదిన వేడుకలు



మధిరరూరల్, జూన్ 10, ప్రభాతవార్త: మధిరలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం మొండితోక సుధాకర్ జన్మదిన వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చావా వేణు, సూరంశెట్టి కిషోర్, మిర్యాల వెంకటరమణగుప్తా, కోనా ధనికుమార్, మునుగోటి వెంకటేశ్వరరావు, దారా బాలరాజు, అద్దంకి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బకు వృద్ధురాలు మృతి

జూలూరుపాడు, జూన్ 10 - ప్రభాతవార్త:



వడదెబ్బకు గురై వృద్ధురాలు మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలోని కాకర్ల పంచాయతీ దుబ్బతండా గ్రామంలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి. దుబ్బతండాకు చెందిన బానోత్ తులసీ (68), రాంజీ దంపతులు కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం సుమారు ఆరు గంటల సమయంలో తనకు నీరసంగా ఉందని, అదే విధంగా గుండెలో నొప్పిగా ఉందని, తనకు వడదెబ్బ తగిలి నీరసంగా ఉందని తన భర్తతో చెప్పి వెంటనే స్పృహ కోల్పోయింది. కుటుంబ సభ్యులు అది గమనించి ఆస్పత్రికి తరలించగా మార్గమధ్యలోనే మృతి చెందింది. వడదెబ్బ తగిలి గుండెనొప్పి తట్టుకోలేక మృతి చెందిందని మృతురాలి కుమారుడు బానోత్ భద్రు పోలీసులకు ఫిర్యాదు చేశారు. జూలూరుపాడు ఎస్సై జీవన్‌రాజు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఫలించిన ఎమ్మెల్యే కూనంనేని కృషి

### పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి ఐదు డయాలసిస్ యూనిట్లు మంజూరు



కొత్తగూడెం, జూన్ 10 - ప్రభాతవార్త: కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృషి ఫలించింది. నియోజకవర్గ పరిధిలోని రెండో ప్రధాన కేంద్రమైన పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి డయాలసిస్ యూనిట్ మంజూరు చేయాలని సంబంధిత శాఖా మంత్రికి, రాష్ట్ర అధికారులపై ఒత్తిడి చేసిన ఫలితంగా ఐదు యూనిట్లతో కూడిన డయాలసిస్ కేంద్రాన్ని మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో ఐదు డయాలసిస్ మిషన్లు మాత్రమే అందుబాటులో ఉండటంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన ఎమ్మెల్యే కూనంనేని గత మార్చి నెలలో లేఖ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ప్రభుత్వం స్పందించి పాల్వంచ ఆస్పత్రికి ఐదు మిషన్లు మంజూరు చేసింది. త్వరలో వీటి ఏర్పాటుకు చర్యలు చేపట్టనున్నారు. ఒక్కో రోగికి ఒక్కసారి డయాలసిస్ నిర్వహిస్తే రూ.30 వేల నుంచి రూ. 50 వేల వరకు ప్రైవేట్ ఆస్పత్రిలో వెచ్చించాల్సిన పరిస్థితిని అధిగమించి ప్రభుత్వ ఆస్పత్రిలో ఈ సేవలు అందుబాటులోకి రావడంతో నిరుపేదలైన డయాలసిస్ రోగులకు ఊరట లభించినట్లైంది.

## రెండోసారి కలిసిన 54 సంవత్సరాల క్రితం ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు

రాజాపేట ప్రభాతవార్త: రాజాపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1969-70 విద్యా సంవత్సరంలో ఎస్ఎస్సి బ్యాచ్ చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం రెండోసారి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. జాల గ్రామానికి చెందిన ఠాగూర్ నర్సింగ్ బన్ సింగ్ ఇంటి వద్ద జరిగిన గృహప్రవేశ శుభకార్యంలో 54 సంవత్సరాల తర్వాత రెండోసారి పూర్వ విద్యార్థులు ఒకచోట కలిశారు. 31 మంది బ్యాచ్‌లో విద్యార్థులు ఉండగా 24 మంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఒకే కుటుంబ సభ్యులగా కలిసి సంతోషంగా గడిపి ఇతరులకు ఆదర్శమయ్యారు. ఈ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థి బల్ల దామోదర్ మాట్లాడుతూ.. రెండోసారి తమ స్నేహితులను కలుసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## రైలు నుంచి జారిపడి యువకుడి మృతి

మధిరరూరల్, జూన్ 10, ప్రభాతవార్త:



గుర్తుతెలియని రైలు నుంచి జారిపడి ఓ యువకుడు మృతిచెందిన సంఘటన మధిర-మోటమర్రి రైల్వేస్టేషన్ల మధ్య సోమవారం చోటుచేసుకుంది. కిలోమీటర్ నెంబర్ 526/2-4ధిగువ మెయిన్‌లైన్ రైలు పట్టాలపై బహుశా ఏదో గుర్తుతెలియని రైలు ఉంచి ప్రమాదవశాత్తూ జారిపడి మృతిచెంది ఉంటాడని రైల్వే పోలీసులు భావిస్తున్నారు. ఇతని వయస్సు 30సంవత్సరాలు ఉంటాయని అతని వద్ద ఎలాంటి గుర్తింపుకార్డులు, ఆధారాలు లభించలేదు. ఈ యువకుడి శవాన్ని గుర్తించటం కోసం ఖమ్మం అన్నం సేవఫౌండేషన్ అధ్యక్షుడు అన్నం శ్రీనివాసరావు సహకారంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీలో భద్రపరిచారు. ఇట్టి కేసును మధిర జీఆర్‌పీ అవుట్‌పోస్టు ఇన్‌చార్జ్ ఎస్.వేణుగోపాల్‌రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు.

## అండర్ డ్రైయినేజీ కోసం రూ.128కోట్లు మంజూరు హర్షణీయం

మధిరరూరల్, జూన్ 10, ప్రభాతవార్త:



మధిర మునిసిపాలిటీలో అండర్ డ్రైనేజీ నిర్మించడం కోసం డిప్యూటీ సీఎం, స్థానిక ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క రూ.128కోట్లు మంజూరు చేయటం చారిత్రాత్మకమైన విషయమని మాజీ మునిసిపల్ చైర్‌పర్సన్ మొండితోక నాగరాణి, సుధాకర్ దంపతులు పేర్కొన్నారు. అనేక సభల్లో మల్లు భట్టి విక్రమార్క మధిర నా ప్రాణమంటూ సందర్భం వచ్చినప్పుడల్లా చెపుతూ ఉంటారన్నారు. దీనికి తగ్గట్టే మధిర మునిసిపాలిటీకి రూ.128కోట్లు అండర్ డ్రైనేజీకి కేటాయించడమే కాక కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన 60రోజుల్లోనే మధిర నియోజకవర్గానికి రూ.370కోట్ల నిధులు కేటాయించి తన ప్రేమను చాటుకున్నారన్నారు. మధిర పట్టణంలో అండర్ డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు మల్లు భట్టి విక్రమార్కకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## భట్టి విక్రమార్క ఫ్లెక్సీకి పాలాభిషేకం



మధిరరూరల్, జూన్ 10, ప్రభాతవార్త: అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా మధిర పట్టణ అభివృద్ధికి కృషిచేస్తున్న ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చిత్రపటానికి కౌన్సిలర్ కోనా ధనికుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, పట్టణ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణగుప్తా ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. సోమవారం స్థానిక తెలంగాణతల్లి విగ్రహం వద్ద కాంగ్రెస్ మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. మధిర పట్టణంలో అండర్ డ్రైనేజీ నిర్మాణం కోసం రూ.128కోట్లు మంజూరు చేసిన భట్టి విక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మధిర నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకువెళ్తుందని, నిరంతరం మధిర నియోజకవర్గం, పట్టణ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేస్తున్న భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్సీ కాలనీలోని మురికి నీటి కాల్వకు శాశ్వత పరిష్కారం చూపాలి

## -సిపిఎం పార్టీ కాటారం మండల కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్




*కాటారం, జూన్ 10, ప్రభాతవార్త*

కాటారం మండల కేంద్రంలోకి స్థానిక అంబేద్కర్ కూడలికి చేరువలో ఉన్న ఎస్సీ కాలనీలోని మురికినీటి కాలువను సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శ్రీకాంత్ సోమవారం సందర్శించి పరిశీలించారు. అనంతరం శ్రీకాంతన మాట్లాడుతూ...ఎస్సీ కాలనీలో ఉండే మురికి నీటి సరఫరా కోసం ఏర్పాటుచేసిన డ్రైనేజీ కాలువలో నీటి సరఫరా లేక చెత్తాచెదారం పేరుకుపోయి మురికి నీరంతా నిలవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఆ మురికి నీరు పేరుకపోవడం వలన దోమలు, డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులను కలిగించే ఇతరత్రా కీటకాలు తయారై ప్రజలను అనారోగ్య బారిన పడేస్తున్నాయని, అక్కడ నివసించే అణగారిన వర్గాలకు, ఆ ప్రజల పిల్లలకు , ఆ పిల్లల భవిష్యత్తుక ప్రమాదం ఉన్నదని దానివలన అక్కడ ఉండే చిన్న చిన్న కుటుంబాలు ఆర్థిక సంక్షోభంలో పడేటువంటి ప్రమాదరం ఉందని, ఎప్పుడైనా గ్రామపంచాయితీ సిబ్బంది తాత్కలికంగా చెత్తని తొలగిస్తే తప్ప ప్రజలకు కనీసం తాత్కాలిక ఉపశమనం కూడా లేకుండా పోతుందని ఆ కాలువ ను ఆనుకొని దాదాపు ఆ చుట్టు ప్రాంత్రంలో 200 కుటుంబాలకు పైగా నివసిస్తున్నారని, కొంతమంది రక్షణ చర్యలు పాటించిన ఎక్కువ మొత్తంలో ప్రజల ప్రాణాలకి ప్రజల ఆరోగ్యానికి నష్టం చేకూర్చే విధంగా ఆ కాలువ పరిస్థితి ఉందని తక్షణమే తహసీల్దార్ లేదా ఎంపీడీవో, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు ఆ కాలువు శాశ్వత పరిష్కారం చూపించే విధంగా చర్యలు తీసుకొని అక్కడి అణగారిన సామాజిక వర్గాల ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని ఆయన కోరారు. లేని పక్షంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యుడు బొడ్డు కిషోర్, నాయకులు మంతేన సుధాకర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బి.టేక్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

*ఇల్లందు,అర్బన్,జూన్, ప్రబాతవార్త10:*



సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కార్మికుల పిల్లలకు యునివర్సిటి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకతీయ యునివర్సిటి కొత్తగూడెంలో చేరేందుకు ప్రత్యేకకోటాలో 2024-25 సంవత్సరానికిగాను ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏరియా జీఎం జాన్ఆనంద్ తెలిపారు. ఈ సందర్భంగ అయన మాట్లాడుతూ, మొత్తం 10 సీట్లలో మైనింగ్ఇంజనీరింగ్‌లో 2, కంప్యూటర్స్ సైన్స్ లో 2, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో 2, ఈఈఈలో 2, ఈసీఈలో2 ఖాళీలు ఉన్నాయన్నారు, ఆర్హత కలిగిన వారుకికౌన్సిలింగ్ ద్వార సీట్లు కేటాయించబడన్నుట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఈనెల 30 లోగా ధరకాస్తు చేసుకోవాలన్నారు.

## ఎన్ఎస్ఆర్ తో ఎలాంటి విభేదాలు లేవు

*రేగొండ, జూన్ 10, ప్రభాతవార్త*



ఎన్ఎస్ఆర్ సంస్థల అధినేత నాయినేని సంపత్‌రావు తో నాకు ఎలాంటి విబేధాలు లేవు అని కొడవటంచ మాజీ ఉప సర్పంచ్ గొల్లేనా సాంబయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గత పది రోజుల క్రితం నాయినేని సంపత్ రావు భూకబ్జా చేశాడని, తన భూమిని అక్రమించుకున్నాడని చేసిన ఆరోపణలు వెనకకు తీసుకుంటున్నానని అన్నారు. ఎన్ఎస్ఆర్ కు గ్రామంలో ఉన్న ప్రధాన రహదారిపై ప్రక్కన మామిడి తోట భూమి నీ ఇద్దరు వ్యక్తుల దగ్గర నేను కొంత భూమిని కొనుగోలు చేశానని, ఎన్ఎస్ఆర్ మిగతా భూమిని కొనుగోలు చేశారని తెలిపారు. ఈ విషయంలో ఇద్దరం కలిసి మాట్లాడుకొని ఒక ఒప్పందం కుదుర్చుకున్నామని, ఇప్పటినుండి తనతో ఎలాంటి విబేధాలు లేవని ఆయన పేర్కొన్నారు. ఎన్ఎస్ఆర్ పై నేను చేసిన అసత్య ఆరోపణలన్నీ అవాస్తమని అన్నారు.

## సిఎన్‌జి గ్యాస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

*గణపురం, జూన్ 10, ప్రభాతవార్త*

సిఎన్‌జి గ్యాస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని గణపురం ఎస్ఐ మచ్చ సాంబమూర్తి అన్నారు. సోమవారం మండలంలోని చెల్పూర్ సునీత ఫిల్లింగ్ స్టేషన్‌లో వాహనాల గ్యాస్ సేవలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎస్ఐ మాట్లాడుతూ సోమవారం నుండి అధికారికంగా కార్లు ఆటోల సౌకర్యార్థం సిఎన్‌జి గ్యాస్ సేవలు ప్రారంభమయ్యాయని వాహనదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మెగా కంపెనీ ఆధ్వర్యంలో గ్యాస్ సేవలు వాడుకలోకి వచ్చాయని గతంలో గ్యాస్ వినియోగించే వాహనాలు వరంగల్ వెళ్లాల్సి వచ్చేదని జయశంకర్ జిల్లాలో మొట్టమొదటిసారిగా సునీత ఫిల్లింగ్ స్టేషన్ ను ఎంపిక చేసి గ్యాస్ సేవలను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. దీంతో వాహనదారులకు ఎంతో మేలు కలుగుతుందని ఎస్ఐ తెలిపారు.

## శివాని పబ్లిక్ స్కూల్‌లో టీచర్స్ ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ వర్క్‌షాపు

*నర్సంపేట, జూన్ 10, ప్రభాతవార్త*



శివాని పబ్లిక్ స్కూల్(గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్) మహేశ్వరంలో తేదీ 08-06-2024 నుండి 10-06-2024వరకు టీచర్స్ ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ వర్క్‌షాపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ట్రైనర్ సిరికొండ అనిల్ కుమార్‌చే ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను 21వ శతాబ్దపు బోధన అవసరాలకు తగినట్లుగా సంసిద్ధులను చేయడానికి ఉపయోగపడే బోధన మరియు బోధనేతర నైపుణ్యాలను గురించి విద్యార్థుల్లో ఎమోషనల్ లెర్నింగ్, సోషల్ లెర్నింగ్ మరియు స్ట్రెస్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించి అవగాహన పెంపొందించే కృత్యాలలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ వేములపల్లి సుబ్బారావు హాజరై ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల్లో(ఐక్యూ)తో పాటు ఈక్యూ, ఎస్క్యూలను కూడా పెంపొందిచుటకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. పాఠశాల డైరెక్టర్ గిరిగాని రాహుల్ వర్మ మాట్లాడుతూ నేటి ఒత్తిడితో కూడుకున్న ప్రపంచంలో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం పెంపొందిచుకొనుటకు ఈ శిక్షణ ఉపయోగపడుతుందని అన్నారు. డైరెక్టర్స్ శ్రీరాం కిరణ్, రామకృష్ణ, దేవేందర్ మరియు పాఠశాల ప్రిన్సిపల్ సురేందర్ పాల్గొన్నారు.

## పశాంతంగా సప్లమెంటరీ పరీక్షలు

*భూపాలపల్లి, జూన్10, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో సోమవారం పదవ తరగతి సంప్లమెంటరీ జీవశాస్త్రం పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ రాంకుమార్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 117 మంది విద్యార్థులు ధరఖాస్తు చేసుకోగా 67 మంది కాగా 53 మంది గైర్హాజర్ అయినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి బందోబస్తు నిర్వహించగా మున్సిపల్ శాఖ సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేయించగా, వివిధ ప్రాంతాల నుండి హాజరయ్యేందుకు ఉచితంగా రవాణ సౌకర్యం కల్పించామన్నారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించటం కోసం గౌరవ కలెక్టర్ ఆదేశాల మేరకు అడిషినల్ కలెక్టర్ వెకంటేశ్వర్లు పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

## వైస్ చైర్మన్ బాధ్యతల స్వీకరణ

*భూపాలపల్లి, జూన్10, ప్రభాతవార్త*




భూపాలపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్‌రెడ్డి సోమవారం తన చాంబర్‌లో పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంకు మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి హాజరై ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, పలువురు కౌన్సిలర్‌లు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు హాజరయ్యారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఇఫ్టూ ఏరియా అధ్యక్ష,కార్యదర్శులుగా వెంకన్న,వెంకటేశ్వర్లు

*ఇల్లందు,అర్బన్,జూన్, ప్రబాతవార్త*





ఎన్డీ అనుబంధ ఇఫ్టూ ఏరియా నూతన కమిటీని ఏకగ్రీవంగ ఎన్నుకున్నట్లు ఇఫ్టూ జిల్లా కార్యదర్శి యాకుబ్‌షావలి తెలిపారు. ఈ సందర్భంగ అయన మాట్లాడుతూ, నూతన ఏరియా ఇఫ్టూ అధ్యక్షుడిగా పాయం వెంకన్న, కార్యదర్శిగా మల్లేల వెంకటేశ్వరులు, ఉపాధ్యాక్షుడిగా వీరన్న, సహయ కార్యదర్శులుగా గురునాథం, కోశాధికారిగా శ్రీరామోజి శేషయ్యలతో పాటు 11 మంది ఆఫీసుబేరర్లను ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతన కమిటీ కార్మికులు ఎదురుకుంటున్నసమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

## మహిళల హక్కుల కోసం దేశవ్యాప్తంగా ఉద్యమించాలి




*ఇల్లందు,అర్బన్,జూన్, ప్రబాతవార్త10:*

రాజ్యాంగ మహిళలకు కలిపించిన హక్కులను, చట్టాలను సక్రమంగ అమలు చేయటంలో పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నరని, దీంతో దేశవ్యాప్తంగమహిళలపై దాడులు పెరిగిపోతున్నాయని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కవిత, పీఓడబ్ల్యు అధ్యక్షురాలు సంధ్యలు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారంపీఓడబ్ల్యు జిల్లా శిక్షణ తరగతుల ముగింపు సందర్భంగ ముఖ్య అతిథిలుగా హజరైన వీర మాట్లాడుతూ, బిజేపి ప్రభుత్వం అదికారంలోకి వచ్చాక, మోడిపాలనలో మహిళలపై దాడులు పెరిగాయన్నారు. మహిళలకు రక్షణ కలిపించటంలో పాలక ప్రభుత్వాలన్ని విఫలం చెందాయన్నారు. కేవలం మహిళలనుఓటు బ్యాంకుగా మాత్రమే వినియోగిస్తున్నరన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే మహిళలపై ప్రేమ ఓలకబొస్తున్నరన్నారు. దీన్ని గుర్తించి మహిళలందరుఏకమై రాజ్యాంగం మనకు కలిపించిన హక్కులు, చట్టాల కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో కళావతి, శారద, నాగలక్ష్మి, ఆదిలక్ష్మి, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## పంప్ స్టోరేజ్ పవర్‌ప్లాంట్‌ను పరిశీలించిన కార్పొరేట్ బృందం

*ఇల్లందు,అర్బన్,జూన్, ప్రబాతవార్త10:*



ఇల్లందు ఏరియాలోని జేకే5 ఓసీలో నూతనంగ ఏర్పాటు చేయనున్న పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ పనులను కార్పొరేట్ ప్రాజెక్ట్ ప్లానింగ్ బృందంసోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ, సహజ వనరులును వినియోగించికుంటు విద్యుత్తు ఉత్పత్తి చేస్తుందన్నారు. ఈ ప్లాంట్ఏర్పాటుతో ఇల్లందు ఏరియాకు కొంత భవిష్యత్తు పెరుగుతుందన్నారు. ఈ బృందం వెంట ఏరియా జీఎం జాన్ ఆనంద్, రవికుమార్, జైనువుద్దిన్, ప్రసాద్, నటరాజ్, నాగేందర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

### -నియోజకవర్గ ఎమ్మెల్యే

### భూక్య మురళీనాయక్

మహబూబాబాద్,జూన్10,ప్రభాతవార్త



ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్యం అందజేయాలని మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. సోమవారం జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఆసుపత్రి రికార్డులను పరిశీలించి రోగులతో మాట్లాడి వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి వచ్చే బీద ప్రజలకు సరైన సమయంలో నాణ్యమైన వైద్యాన్ని అందించాలని వైద్యులకు సూచించారు. అదేవిధంగా ఆసుపత్రిల్లో ఎటువంటి సమస్య ఉన్నా తక్షణమే నా దృష్టికి తీసుకరావాలని అన్నారు. ఆసుపత్రి సిబ్బంది రోగుల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని దురుసుగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం ఎమ్మెల్యేను ఆసుపత్రి ఇంచార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వర్ వైద్యులతో కలసి శాలువాతో సన్మానించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## అంగన్వాడి సెంటర్లో మురిగిన కోడిగుడ్లు

### -గర్భిణీ, బాలింత మహిళలకు పంపిణీ

### -పలువురికి అస్వస్థత

బయ్యారం,జూన్10,ప్రభాతవార్త



మండలంలోని కొత్తపేట రెండవ అంగన్వాడి సెంటర్లో సోమవారం మహిళలకు, బాలింతలకు పౌష్టికాహారం పేరుతో ప్రభుత్వం నుండి కోడిగ్రుడ్లు పంపిణీ చేయాల్సి ఉండగా మురిగిన కోడిగ్రుడ్లు పంపిణీ చేయడంతో వాటిని భుజించిన మహిళలు అస్వస్థతకు గురయ్యారు. మరికొంతమంది మహిళలు మురిగిన కోడిగుడ్లను సెంటర్ ఎదుట బయట పడవేసినట్లు సమాచారం. పౌష్టికాహారం పేరుతో నాసిరకం గ్రుడ్లు ఇవ్వడం ఏమిటని పలువురు మహిళలు శాపనార్థాలతో ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై అంగన్వాడి టీచర్ మల్లికాంబను వివరణ కొరగా ప్రతినెలా ప్రతిసెంటర్‌కు టెండరుదారుడు నాసిరకం కోడిగుడ్లు ఇచ్చి బిల్లు పెట్టుకుంటున్నారని వీటి పంపిణీలో మా తప్పేమి లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు నాణ్యమైన కోడిగ్రుడ్లు సెంటర్‌కు ఇవ్వాలని కోరారు.

## మద్యం సేవించి వాహనాలు నడుపరాదు

### -మరిపెడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ హతిరాం

మరిపెడ,జూన్10,ప్రభాతవార్త



వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని మరిపెడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.హతిరాం వాహనదారులను హెచ్చరించారు. సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. వేగం కన్న ప్రాణం మిన్నా అని మైనర్లు వాహనాలు నడిపితే రూ.25వేల జరిమానాతో పాటు జైలుశిక్ష అనుభవించక తప్పదన్నారు. వాహన ఓనర్‌పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆటోలలో పరిమితికి మించి ప్యాసింజర్లను ఎక్కించుకోవద్దని, ట్రాక్టర్లకు తప్పనిసరిగా వెనకాల రేడియం స్టిక్కర్లు వేయించుకోవాలని, ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదన్నారు. గ్రామాల్లో అక్రమ వ్యాపారాలు జరిగితే పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. సిఐ వెంట ఎస్సై తహెర్‌బాబా, సంతోష్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు

### -700లీటర్ల బెల్లంపానకం ధ్వంసం

### -ఎక్సైజ్ సిఐ చిరంజీవి

మహబూబాబాద్,జూన్10,ప్రభాతవార్త



మున్సిపాలిటిలో ఎక్సైజ్ సిఐ జి.చిరంజీవి ఆధ్వర్యంలో సుందరయ్యనగర్, ఆర్టీసీ కాలనీల్లో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గుడుంబా సేవించడం వలన అనేక అనార్థాలకు దారితీస్తుందని ప్రాణాలు పోయే ప్రమాధం కూడా ఉందన్నారు. ఇప్పటి నుండి ఎవరైనా సారాయి జోలికి వెళ్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దాడుల్లో 700లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సైలు జి.మౌనిక, ఆర్.కిరిటి, సిబ్బంది పాల్గొన్నారు.

## రామోజిరావు పత్రికారంగానికి ఎనలేని సేవలు చేశారు

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూన్10,ప్రభాతవార్త



రామోజిరావు పత్రికా రంగానికి ఎనలేని సేవ చేశారని ఆయన మృతి చాలా బాధాకరం అని పేపర్ డిస్టిబ్యూషన్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపాల్ అన్నారు. రామోజిరావు మృతి సందర్భంగా స్థానికంగా ఆయన చిత్రపటానికి అసోసియేషన్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనేకమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించిన మహనీయుడు రామోజిరావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు శంకర్, సురేష్, శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్యప్రసాద్, కార్యవర్గ సభ్యులు వెంకట్, ఇబ్రహిం, ముత్తయ్య, వీరన్న, సర్క్యులేషన్ ఇంచార్జ్‌లు, పేపర్ బాయ్స్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

### -ప్రధానోపాధ్యాయులు కిషన్‌నాయక్



మహబూబాబాద్,జూన్10,ప్రభాతవార్త

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని జమాండ్లపల్లి ఎంపిపిఎస్, జెడ్పిహెచ్ఎస్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గుగులోతు కిషన్‌నాయక్, సమ్మెట వెంకటేశ్వర్లులు అన్నారు. సోమవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా బడిఈడు పిల్లలను, బడిబయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించాలని తల్లితండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఉపాధ్యాయ బృందంచే నాణ్యమైన విద్య లభిస్తుందని అదేవిధంగా పాఠశాలల్లో వారానికి మూడురోజులు కోడిగుడ్లు, రాగాజావ, ఉచిత దుస్తులు, ఉచిత పుస్తకాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మఆదర్శపాఠశాల కమిటీ చైర్మన్‌లు డి.ఉమ, సునిత, ఉపాధ్యాయ బృందం ప్రభావతిదేవి, మహేశ్వర్, సరిత, బ్రహ్మం, మధుసూదనాచారి, తిరుపతమ్మ, అనిత, వెంకటమ్మ, కల్పన, భారతమ్మ, వసంత, సునిత తదితరులు పాల్గొన్నారు.

## విత్తనషాపుల్లో పోలీస్, వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో తనిఖీలు



బయ్యారం,జూన్10,ప్రభాతవార్త

మండలంలోని రైతుమిత్ర విత్తనషాపు, రామచంద్రాపురంలోని సనా ట్రేడర్స్, శ్రీరామ ఫర్టిలైజర్స్ అండ్ సీడ్స్ దుకాణాల్లో టాస్క్‌ఫోర్స్ టీం సోమవారం తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖిల్లో భాగంగా ఏవో రాంజి ఫార్మా డిటెయిల్ రిజిస్టర్, ఇన్వాయిస్ బిల్స్, క్యాష్ బిల్స్, ప్రిన్సిపల్ సర్టిఫికెట్, స్టాక్‌బోర్డు, ధరపట్టికలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం టాస్క్‌ఫోర్స్ టీం ఎస్సై జి.ఉపేందర్ మాట్లాడుతూ దుకాణ యజమానులు రోజువారిగా స్టాక్‌బోర్డు మెంటెన్ చేయాలని, ఉప్పలపాడు, వెంకట్రాంపురం, బాలాజిపేట, గౌరారం, నర్సాతండా, చొక్లతండా, సంగ్యతండాల్లో మొబైల్ వాహనాల మీద అపరిచిత వ్యక్తులు వచ్చి అమాయక రైతులకు పత్తి, మిరప విత్తనాలు అమ్ముచున్నారని రైతులు జాగ్రత్తగా ఉండి వారిని పట్టించినట్లైతే పట్టించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ తనిఖీల్లో వ్యవసాయ విస్తరణ అధికారి సురష్, కానిస్టేబుల్స్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి



బయ్యారం,జూన్10,ప్రభాతవార్త

నూతన విద్యాసంవత్సరం ప్రారంభమవుతున్న వేళ ఫీజు ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాల, కళాశాలల్లో ఫీజుల దోపిడి పెరిగిపోయిందని వెంటనే వాటిని అరికట్టి ఫీజునియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు. సోమవారం శ్రీరామ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో అనుమతులు లేకుండా ప్రైవేట్ పాఠశాలలు ముందస్తు అడ్మిషన్లు చేస్తూ రిజిస్ట్రేషన్ ఫీజులు సైతం భారీగా వసూలు చేస్తున్నారన్నారు. 1994 సంవత్సరంలో జీవో నెంబర్ ఒకటి ప్రకారం ఎలాంటి లాభాలు లేకుండా విద్యాసంస్థలు పనిచేయాలనే జివో ఉన్నప్పటికి ప్రైవేట్ యాజమాన్యం జీవోను కాలరాస్తూ విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని లేనియెడల సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు కార్తిక్, శ్రీరామ్, మహేందర్, సంతోష్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో పాడిగేదెలు మృతి

కురవి,జూన్10,ప్రభాతవార్త

విద్యుత్‌షాక్‌తో రెండు పాడిగేదెలు మృతిచెందిన సంఘటన మండలంలోని కందికొండ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. బాధితుడు ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం రోజువారిగా గేదెలను మేతకోసం వ్యవసాయ బావుల వద్దకు తీసుకెళ్తుండగా ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి విద్యుత్ తీగెలు తెగిపడడంతో ప్రమాధవశాత్తు గేదెలు విద్యుత్ తీగెలను తాకడంతో విద్యుత్‌షాక్ తగిలి అక్కడికక్కడే మృతిచెందాయి. గేదెల విలువ సుమారు లక్ష రూపాయాలు ఉంటాయని ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ తీగెలు తెగిపడకుండా జాగ్రత్తపడాలని వారి నిర్లక్ష్యం వల్లే పశువులు విద్యుత్‌ఘాతానికి గురై మరణిస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## నాచినపల్లిలో మోడల్ కామన్ సర్వీస్ సెంటర్ ప్రారంభం

దుగ్గొండి, జూన్ 10, ప్రభాతవార్త

మండలంలోని నాచినపల్లి గ్రామంలో సోమవారం కామన్ సర్వీస్ సెంటర్ డిజిటలైజేషన్ ప్రక్రియ ను జిల్లా సీఎస్ఇ డిస్ట్రిక్ మేనేజర్ ఆర్.లావణ్య ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు డిజిటలైజేషన్ సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# అస్తవ్యస్తంగా బస్సుల నిర్వహణ..!





**అవస్థలు పడుతున్న ప్రయాణికులు**

**మూడు గంటల పాటు కోదాడకు బస్సురాలేదు**

**ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**
ఖమ్మం పాత బస్టాండ్ నుండి పలు ప్రాంతాలకు బస్సుల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో ఖమ్మం పాత బస్టాండ్ నుండే రాకపోకలు జరుపుతారు. సోమవారం ఖమ్మం పాత బస్టాండ్ నుంచి కోదాడ వైపు వెళ్లేందుకు సాయంత్రం దాదాపు 3గంటల పాటు ఒక్క బస్సు కూడా రాలేదని ప్రయాణికులు పేర్కొన్నారు. దాంతో పెద్ద సంఖ్యలో కోదాడ వైపు వెళ్లే ప్రయాణికులంతా బస్టాండ్ వెలుపల ఇన్‌గేట్ సమీపంలో జాతర మాదిరిగా బస్సులకోసం ఎదురుచూస్తు నిలబడ్డారు. వంటి పిల్లలను వెంటపెట్టుకొని మహిళలు వృద్దులు, బస్సులు సమయానికి రాకపోవడంతో ఇబ్బందులు పడ్డారు. ఇది ఇలా ఉంటే మూడు గంటల పాటు ఒక్క బస్సు కూడా కోదాడ వెళ్లేందుకు రాకుండా మూడు గంటల తర్వాత ఒకే సారి ఆరు బస్సులు ఇటు కోదాడ డిపోకు చెందినవి అటు ఖమ్మం డిపోకు చెందినవి ఆర్టీసి బస్సుల ర్యాలీ మాదిరిగా ఒకే సారి బస్టాండ్‌లోకి వచ్చాయి. ప్రయాణికులంతా బస్టాండ్ ప్రాంగణమంతా బస్సుల కోసం పరుగులు తీసే దృశ్యం ఏదో జరిగిపోతుందనే అతృతతో పరుగులు తీస్తున్నట్లు అనిపించింది. వస్తే ఒకేసారి వరుసగా బస్సులు రావడం ఆగిపోతే ఒక్క బస్సు కూడా రాకుండా గంటల తరబడి ఆగిపోవడంపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అటు కోదాడ డిపో ఇటు ఖమ్మం డిపోల నుండి నడిచే బస్సుల సమయాలను సమీక్షించుకొని అన్ని ఒకేసారి వచ్చే విధంగా కాకుండా ఒకటి తర్వాత ఒకటి ఒక అరగంట గ్యాప్‌తో నడిపిస్తే బాగుంటుందని ప్రయాణికులు సూచిస్తున్నారు. అలా నడిపితే ఇబ్బంది లేకుండా ఉంటుందని సూచిస్తున్నారు. ఇది ఇలా ఉంటే ఫ్రీ బస్ సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించినందున గంటల తరబడి ఆలస్యమైనా మహిళలు ఆర్టీసి బస్సు కోసమే వేచి ఉండటం కూడా ప్రయాణీకులు రద్దీని పెంచింది. ఇక బస్టాండ్ నుంచి బయలుదేరిన బస్సులు కొన్ని ఖమ్మం కాల్వఒడ్డులో ఆపకుండా వెళ్లిపోవడం పట్ల కూడా ప్రయాణీకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొంత మంది డ్రైవర్లు కండక్టర్లు ఓపికతో ప్రయాణీకులను ఎక్కించుకొని పోతుండగా కొంత మంది మాత్రం ప్రయాణీకులు ఆపే ప్రయత్నం చేసినా ఆపకుండా వెళ్లిపోతున్నారు. ఇది కోదాడ ఖమ్మం రూట్‌కు సంబంధించిన వ్యవహారం కాగా మిగిలిన రూట్లలోను సాధారణ స్టేజిల వద్ద కొంత మంది బస్సు డ్రైవర్లు ఆపకుండా వెళ్లిపోతున్నారంటూ ప్రయాణీకులు ఆరోపిస్తున్నారు. ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన తర్వాత ప్రయాణీకుల రద్దీని తట్టుకొని ఆర్టీసి సిబ్బంది పనిచేస్తున్నప్పటికి బస్సుల నిర్వహణ విషయం లో సరైన చర్యలు తీసుకోకపోవడం వల్ల విమర్శ లు ఎదుర్కొంటున్నారు. దీనిపై ఆర్టీసి రీజినల్ మేనేజర్ సమీక్షించి చర్యలు తీసుకోవాలని ప్రయాణీకులు కోరుతున్నారు.







## నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన బీఈడీ విద్యార్థులకు అభినందనలు

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**
2022 -2024 విద్యా సంవత్సరానికి గాను కాకతీయ యూనివర్సిటీ ప్రకటించిన బీఈడీ ఫైనల్ సెమిస్టర్ పరీక్ష ఫలితాలతో గిరిజన బీఈడీ కళాశాల విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత నెలలో చివరి సెమిస్టర్ పరీక్షలకు 94 మంది విద్యార్థులు హాజరయ్యారని, వారిలో అందరూ విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులు అయ్యారని అన్నారు. అందులో 7.79 సీజీపీఏతో కొప్పు మౌనిక ప్రథమ స్థానంలో, 7.76 సీజీపీఏతో వాంకు దోత్ సంతోష్‌కుమార్ ద్వితీయ స్థానంలో 7,68 సీజీపీఏ, పునెం తనుజ ద్వితీయ స్థానిక సాధించారని అన్నారు. యూనివర్సిటీ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించడానికి కృషిచేసిన కళాశాల ప్రిన్సిపల్ వీరునాయక్‌ను అధ్యాపకులను డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి మణెమ్మతో పాటు ఆయన అభినందనలు తెలిపారు.

ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి అత్యంత మారుమూల గిరిజన ప్రాంతాల నుంచి ఉపాధ్యాయ శిక్షణ కొరకు గిరిజన బీఈడీ కళాశాలలో ప్రవేశం పొందుతున్న విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాచలం గిరిజన బీఈడీ కళాశాల రాష్ట్రంలోనే అత్యుత్తమ శిక్షణ కళాశాలగా గుర్తింపు పొందిందని, కళాశాలలో విద్యార్థుల హాజరు 100 శాతం ఉంటుందని, ఉపాధ్యాయ పోటీ పరీక్షలలో కూడా గిరిజన బీఈడీ కళాశాలలో శిక్షణ పొందిన విద్యార్థులు ప్రథమంగా ఉంటూ ఉద్యోగాలు సాధిస్తున్నారని ఆయన అన్నారు. కళాశాలలో ఉపాధ్యాయ శిక్షణతో పాటు జీవన నైపుణ్యాలు, నైతికత, ముర్తిమత్వ వికాసం, తదితర అంశాల పట్ల ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన అన్నారు. గిరిజన బీఈడీ కళాశాల పూర్తిస్థాయి వనరులతో అత్యుత్తమంగా నిర్వహించడం జరుగుతుందని, అలాగే ఇతర అధికారుల సహాయ, సహకారాలు సూచనలతో మంచి ఫలితాలతో నిర్వహించబడుతుందని, ఇక ముందు కూడా గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు మరింత సమిష్టి కృషితో ప్రిన్సిపల్, అధ్యాపకులు పనిచేయాలని తెలుపుతూ ఈ సందర్భంగా వారికి, విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు.

# సింగరేణిలో అధికారుల బదిలీలు

**- పలువురు ఏజీఎంలకు జీఎంలుగా పదోన్నతి బదిలీలు**




**కొత్తగూడెం సింగరేణి, జూన్10 - ప్రభాతవార్త:**
సింగరేణిలో పలువురు అధికారులను బదిలీ చేయడంతో పాటు అడిషినల్ జనరల్‌మేనేజర్ (ఏజీఎం)లకు జనరల్ మేనేజర్లు (జీఎం)గా పదోన్నతులను కల్పిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయి. పర్సనల్ డిపార్టుమెంట్‌లో ఏజీఎం లుగా బాధ్యతలను నిర్వహిస్తున్న శ్యామ్యుల్ సుధాకర్, బెర్నెడెట్ నికోలస్‌లకు జీఎంలుగా పదోన్నతులను కల్పించారు. వీరిని డైరెక్టర్ (పా) శ్రీనివాస్‌కు రిపోర్టు చేయాల్సిందిగా తెలిపారు. నూతన జీఎం పర్సనల్, వెల్ఫేర్ అండ్ ఆర్‌సీగా నియమితులైన శ్యామూల్ సుధాకర్ బాధ్యతలను స్వీకరించే వరకు ఇప్పటికే బాధ్యతలను నిర్వహిస్తున్న బీఆర్.దీక్షితులు కొనసాగుతారని తెలిపారు.

- మరొక ఉత్తర్వులో ఈఅండ్ఎం విభాగంలో ఏజీఎంలు, డీజీఎంలుగా బాధ్యతలను నిర్వహిస్తున్న వారిని బదిలీ చేస్తున్నట్లు తెలిపారు. ఏజీఎంలు సోమయాజులు. వి.రామమూర్తి, పాలపర్తి ఎలీషాలను ఈఅండ్ఎం విభాగం జీఎంలుగా పదోన్నతిని కల్పిస్తు ఉత్తర్వులు ఇచ్చారు. బదిలీ అయిన అధికారులు, ప్రస్తుత అండ్ బదిలీ అయిన స్థానాల వివరాలు ఇలా-అధికారిః పి. శామ్యూల్ సుధాకర్, ప్రస్తుత స్థానంః ఎండీ. సింగరేణి సూపర్ బజార్ కొత్తగూడెం అండ్ ఎఫ్ ఏసీ జీఎం (పర్సనల్), వెల్ఫేర్ అండ్ ఆర్‌సీ. బదిలీ స్థానంః జీఎం (పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సీ.

-అధికారిః బెర్నెడెట్ నికోలస్ ప్రస్తుతస్థానం ఏజీఎం(పర్సనల్), ఎడ్యుకేషన్, కార్పొరేట్, బదిలీ అయిన స్థానం జీఎం(పర్సనల్)ఎడ్యుకేషన్ కార్పొరేట్. ఆదేశాలు తక్షణమే అమల్లోకి వస్తాయని తెలిపారు.

-అధికారి సోమయాజులు.వి.రామమూర్తి ఏజీఎం (ఈఅండ్ఎం), ప్రస్తుతస్థానంః ఏరియా ఈఅండ్ఎం ఇంజినీర్, ఆర్‌జీ1. బదిలీస్థానం 0బై0 జీఎం (ఈఅండ్ఎం) టెక్నికల్ సర్వీసెస్, కార్పొరేట్‌కు బదిలీ చేస్తూ డైరెక్టర్ ఈఅండ్ఎంకు రిపోర్టు చేయాలని పేర్కొన్నారు.

-పాలపర్తి ఎలీషా ఏజీఎం (ఈఅండ్ఎం) ప్రస్తుత స్థానం ఏరియా ఈఅండ్ ఎం ఇంజనీర్ ఆర్‌జీ.3. బదిలీస్థానం 0బై0 జీఎం (ఈఅండ్ఎం) స్టోర్స్, కార్పొరేట్. డైరెక్టర్ ఆపరేషన్స్‌కు రిపోర్టు చేయాలని తెలిపారు.

-దాసరి వెంకటేశ్వర్‌రావు డీజీఎం (ఈఅండ్ఎం) ప్రస్తుతస్థానం సీఎస్‌పీ.ఎస్ఆర్‌పీ. బదిలీ స్థానంః ఏరియా ఈఅండ్ఎం ఇంజినీర్, ఆర్‌జీ1. రిపోర్టు చేయాల్సింది జీఎం.ఆర్‌జీ1

- వై.విజయశేఖర బాబు డీజీఎం (ఈఅండ్ఎం) ప్రస్తుతస్థానం ఏరియా వర్క్‌షాప్, ఇల్లెందు. బదిలీస్థానంః ఏరియా ఈఅండ్ఎం ఇంజినీర్ ఆర్‌జీ, 3 రిపోర్టు చేయాల్సింది జీఎం ఆర్‌జీ.3 ఈ ఆదేశాలు తక్షణమే అమల్లోకి వస్తాయన్నారు.

## పూర్తి అయిన నూతన చట్టాలపై అవగాహన తరగతులు

**-ప్రతిభ కనపరిచిన అధికారులకు జ్ఞాపికను ప్రదానం చేసిన ఏఎస్పీ**





**భద్రాచలం, ప్రభాతవార్త :**
భద్రాచలం అసిస్టెంట్ సూపరింటెండెంట్ పోలీసు పరితోష్ పంకజ్ ఆదేశాల మేరకు సీఐ పి.నాగరాజు, ఎస్సై పి.వి.ఎన్.రావులు భద్రాచలం సబ్ డివిజన్ పరిధిలో గల పోలీసు అధికారులకు జూలై నుంచి అమలులోకి రానున్న నూతన చట్టాలపై అవగాహన శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారు. కాగా ఈ అవగాహన శిక్షణ తరగతులు మంగళవారం ముగిసాయి. శిక్షణలో పాల్గొన్న వారికి ఏఎస్పీ కార్యాలయంలో ఏఎస్పీ సర్టిఫికేట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ .. కొత్త చట్టాలు రావాల్సిన అవశ్యకత గురించి వివరించారు. అదేవిధంగా శిక్షణలో ప్రతిభ చూపిన అధికారులకు జ్ఞాపిక అందజేసి సత్కరించారు.

# ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి : పిడిఎస్‌యు

**- ఖమ్మం జిల్లాలో ఉన్న అనుమతులు లేని ఇంటర్నేషనల్ స్కూల్స్ రద్దు చేయాలి**

**- అడిషనల్ కలెక్టర్ సత్యప్రసాద్ వినతిపత్రం అందజేత**

**- పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మస్తాన్**



**కార్పొరేషన్, జులై 10, ప్రభాతవార్త:** నగరంలో పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా కమిటి ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ పాఠశాలలు అనుమతులు లేకుండా నడిపిస్తున్న వాటిపై చర్యలు తీసుకోవాలని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని ఇంటర్నేషనల్ పాఠశాలను రద్దు చేయాలని పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మస్తాన్ సోమవారం తెలిపారు. నూతన విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని అద్దె భవనాల్లో నడుపుతున్న హాస్టల్స్, గురుకులాలకు సొంత భవనాలు ఏర్పరచాలని వారు కోరారు. ప్రతి మండల కేంద్రంలో జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేయాలని అడిషనల్ కలెక్టర్ సత్యప్రసాద్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మస్తాన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ఉన్న ఇంటర్నేషనల్ స్కూల్స్ అనుమతులు లేకుండా నడిపిస్తున్న వాటిని రద్దు చేసి, అద్దెల్లో నడుపుతున్న హాస్టల్ గురుకులాల్లో సొంత భవనాలను ఏర్పాటు చేయాలని ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని వారన్నారు. నూతన విద్యా సంవత్సరానికి ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలని వారు అన్నారు. కానీ ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారులు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు అనుమతులు లేకుండా నడుపుతున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేక హాస్టల్లో మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే అధికారులు మాత్రం ఏమి పట్టించుకోకుండా నిమ్మికి నీరు ఎత్తిన లాగా ఉన్న పరిస్థితి ఖమ్మం జిల్లాలో కనబడుతోంది. నూతన విద్యా సంవత్సరం ఈనెల 12వ తారీఖు నుంచి ప్రారంభం కాబోతుందని ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలని వారు కోరారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఇంటర్నేషనల్ స్కూల్‌లను రద్దు చేయకుండా ఉంటే అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలపై చర్యలు తీసుకోకుండా ఉంటే ఇప్పటికైనా నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా సంస్థలను బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. లేని పక్షంలో పిడిఎస్‌యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు మణికంఠ, రామకృష్ణ,శ్రీకాంత్ పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్



## పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలి

**ఐఎఫ్‌టియు జిల్లా కమిటి డిమాండ్**

**కార్పొరేషన్, జులై 10, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టియు ఖమ్మం జిల్లా కమిటి ఆధ్వర్యంలో జిల్లాలో అన్ని గ్రామ పంచాయితీల్లో గత ఆరునెలలకు పైగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను కలెక్టర్ స్పెషల్ ఫండ్ నుంచి వెంటనే చెల్లించాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అమరపుడి అప్పారావు, పగిడి కత్తుల రామదాసు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో అన్ని గ్రామ పంచాయితీల్లో గత 8,9 నెలలుగా జిల్లా వ్యాప్తంగా కార్మికులకు వేతనాలు అందక అందుబాటులో అర్థాకలతో వీధిన పడాల్సిన పరిస్థితుల్లో గ్రామపంచాయితీ కార్మిక వర్గం ఉందన్నారు తక్షణమే కలెక్టర్ వెంటనే స్పందించి పెండింగ్‌లో వేతనాలను తన స్పెషల్‌ఫండు నుంచి వెంటనే మంజూరు చేయాలని కోరారు. గత ప్రభుత్వంలో కార్మికులు 34రోజులు సమ్మె చేస్తే పాలక ప్రభుత్వాలు గానీ, ప్రభుత్వ అధికారులు కానీ స్పందించకుండా కార్మికులను ఇబ్బంది పెట్టినటువంటి పరిస్థితి ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామ పంచాయితీ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతన చట్టాన్ని అమలు చేసి పంచాయితీ కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా నాయకులు తుళ్లూరి వెంకటేశ్వర్లు, సత్య, మోచర్ల సూర్యప్రకాష్, పడిశాల గోపయ్య, ఎస్‌కె బాషా, గుగులోతు హరిదాస్, చెరుకుపల్లి కొండలరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## అర్జీలను, ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరిస్తాం

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**



అర్జీలను, ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరిస్తామని ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్ అన్నారు. సోమవారం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలోని సమావేశ మందిరంలో గిరిజన దర్బార్‌కు ఆయన హాజరయ్యారు. వివిధ ఆదివాసీ గిరిజన గ్రామాల నుంచి గిరిజన దర్బార్‌లో వివిధ సమస్యల గురించి అర్జీలు సమర్పించడానికి వచ్చిన గిరిజనుల నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి మిగతా వాటిని సంబంధిత అధికారులు పంపుతూ, అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. గిరిజన దర్బార్‌లో వచ్చిన అర్జీలన్నీ ప్రత్యేకమైన రిజిష్టర్లకు నమోదుతో పాటు ఆన్‌లైన్ చేయించి అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతల వారీగా సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్‌రాజ్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి మణెమ్మ, ఆర్సీవో గురుకులం వెంకటేశ్వరరాజు, ఏడీఎంహెచ్‌వో భాస్కర్, డీటీఆర్‌వోఎఫ్ఆర్ శ్రీనివాస్, ఏపీవో పవర్ మునీర్‌పాషా, డీఎస్‌వో ప్రభాకర్ రావు, మేనేజర్ ఆదినారాయణ, ఎస్‌డీసీ వెంకటేశ్వర్లు వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది, పాల్గొన్నారు.

## భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

**ఎస్సీ,ఎస్టీ జాతీయ కమీషన్‌ను ఆశ్రయించిన బాధితులు**

**కబ్జాదారుల నుంచి రక్షణ కల్పించండి**

**విలేకరుల సమావేశంలో వెంకటాయపాలెం బాధితులు**



**ఖమ్మం, జూన్ 10, ప్రభాతవార్త:** రఘునాధపాలెం మండలం, వి.వెంకటాయపాలెం గ్రామంలోని సర్వేనెంబర్ 99లో ఉన్న య1.15కుంటల భూమిని ప్రభుత్వం దళితులకు ఇచ్చిందని, ఆ భూమిని కొందరు కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని గ్రామానికి చెందిన బాధితులు కాంపాటి రవి, తగరం కొండలరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 1958లో జహీర్ అహ్మద్ అనే ఖమ్మం జిల్లా కలెక్టర్ సర్వేనెంబర్ 99లో య1.15కుంటల భూమిని కాంపాటి పెద్ద వీరయ్య, కాంపాటి మల్లూర్, తగరం నాగమ్మ, భర్త: వీరయ్యతో పాటు మరో పదిమంది దళిత కుటుంబాలకు ఉచితంగా భూమిని పంపిణీ చేశారని దీనికి సంబంధించిన వివరాలు రెవిన్యూ రికార్డులలో అనగా పహణిలో సర్కార్ అబాదీలో అని పొందుపరిచి ఉన్నదని తెలిపారు. ధరణి పోర్టల్‌లో కూడా దళితులకు పంపిణీ చేసిన ఇండ్ల స్థలాలు అని చూపిస్తున్నాయని అటువంటి స్థలాన్ని గ్రామానికి చెందిన కుతుంబాక రాజు, కుతుంబాక రవీందర్ (లేటు), కుతుంబాక శ్రీహరి (లేటు), కుతుంబాక మధుసూదన్ అనే వ్యక్తులు దౌర్జన్యంగా, డాక్యుమెంట్లు లేకుండా ఈ స్థలాన్ని ఆక్రమించి ఇళ్లు నిర్మిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తగరం వెంకన్న, కాంపాటి పవన్, తగరం శ్రీకాంత్, తగరం సతీష్, తగరం నాగమ్మ, కాంపాటి వెంకటమ్మ, కాంపాటి ఉమ, తగరం భూలక్ష్మి, తగరం ఆదాం, తగరం ఉప్పమ్మ, తగరం ధనమ్మ పాల్గొన్నారు.

## ధరణి పెండింగ్ ఫైళ్ల పరిష్కారం వేగవంతం చేయాలి

**వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**



**ఖమ్మం, జూన్ 10, ప్రభాతవార్త:** ధరణి పెండింగ్ ఫైళ్ల పరిష్కారం వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్ హాల్ నుండి రెవిన్యూ అధికారులతో ధరణి,రిజిస్ట్రేషన్ల పెండింగ్‌పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి ఫిజికల్ ఫైళ్ల ఆన్‌లైన్ అప్‌లోడ్ ప్రక్రియలో వేగం పెంచాలన్నారు. తహశీల్దార్లు ఫిజికల్ ధరణి ఫైళ్లను అప్‌లోడ్ చేస్తే, ఆర్డీవోల లాగిన్‌కు వస్తాయని, ఆర్డీవోలు పరిశీలించి అదనపు కలెక్టర్‌కు సమర్పించాలని అన్నారు. పెండింగ్ స్లాట్ల పరిష్కారం పూర్తి చేయాలన్నారు. పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ అధికారులను ఆదేశించారు.

## డిజిటల్ సేవా సర్వీస్ ఇంటర్నెట్ జిరాక్స్‌సెంటర్‌ను ప్రారంభించిన మేయర్



**కార్పొరేషన్, జూన్ 10, ప్రభాతవార్త:** నగరంలో 59వ డివిజన్ దానవాయిగూడెం కాలనీ మెయిన్‌రోడ్డులో ఉమా రాణి డిజిటల్ సేవా సర్వీస్ ఇంటర్నెట్, జిరాక్స్ సెంటర్‌ను సోమవారం నగర మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించారు. ఈ ఇంటర్నెట్ జిరాక్స్ సెంటర్‌లో ఆధార్ సర్వీసెస్, జీరో బ్యాలెన్స్, అకౌంట్,పాన్‌కార్డ్, జాబ్ అప్లికేషన్, ఓటర్ కార్డు, జిరాక్స్,కలర్ జిరాక్స్, కరెంటు బిల్లులు, స్కాలర్‌షిప్, ఆన్లైన్ ఇంటి పన్ను, పంపువన్ను, కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్, లామినేషన్, మోటర్ ఇన్సూరెన్స్,రైలు,బస్సు రిజర్వేషన్, మనీ ట్రాన్స్‌ఫర్ రోడ్ ట్యాక్స్, ఇ-శ్రమ్‌కార్డ్ మొదలగు సర్వీసులు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు ఉమారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు 59వ డివిజన్ కార్పొరేటర్ బట్టపోతుల లలితారాణి, నెమలి, కిషోర్, బచ్చలకూరి,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# మరిన్ని సేవలు అందజేయాలి

**-మణుగూరు లయన్స్‌క్లబ్ నూతనకమిటీ**

**ప్రమాణస్వీకారంలో ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 10 :*

పినపాక ఏజెన్సీలో లయన్స్‌క్లబ్ ఆఫ్ మణుగూరు సేవా కార్యక్రమాలు అమోఘమని, మరిన్ని సేవలు అందజేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం రాత్రి మణుగూరు పట్టణంలోని స్నేహగార్డెన్స్ ఫంక్షన్‌హాలులో నిర్వహించిన లయన్స్‌క్లబ్ ఆఫ్ మణుగూరు నూతన కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఆపదలో ఉన్నవారికి లయన్స్‌క్లబ్ అందజేస్తున్న సామాజిక సేవలు



ప్రశంసనీయమని, వారి సేవలు పలువురికి స్ఫూర్తిదాయకమన్నారు. నూతన కమిటీ మరిన్ని సేవాకార్యక్రమాలు నిర్వహించి అందరి అభిమానాలు పొందాలన్నారు. ఈ ప్రాంతంలో లయన్స్‌క్లబ్‌కు ఆర్థికంగా సహాయసహకారాలు అందిస్తున్న చార్టర్డ్ ప్రెసిడెంట్ పిల్లారిశెట్టి హరిబాబుకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. తొలుత లయన్స్‌క్లబ్ ఆఫ్ మణుగూరు 30వ ప్రెసిడెంట్‌గా నల్లగట్ల సత్యప్రకాష్, సెక్రెటరీగా షేక్ మీరా హుస్సేన్, ట్రెజరర్‌గా ఎం.శ్రీనివాసరావులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ సీహెచ్‌వీ.శివప్రసాద్, కాపా మురళీకృష్ణ, వెంకటపుల్లయ్య, గాజుల కోటేశ్వరరావు, గాజుల పూర్ణచందర్‌రావు, అడబాల నాగేశ్వరరావు, ఎం.నాగేశ్వరరావు, రాజయ్య, వి.కృష్ణమోహన్, భూక్యా ప్రసాద్, జి.లక్ష్మణ్‌రావు, గాజుల రమేష్‌కుమార్, దండా రాధాకృష్ణ, దుగ్గి సతీష్‌కుమార్, కముజు చంద్రమోహన్, బేతంచర్ల వెంకటేశ్వర్లు, డాక్టర్ సమ్మయ్య, చింతపల్లి రాంబాబు, భాగం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేటర్ల పదోన్నతుల కోసం చర్యలు తీసుకోవాలి

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 10 :*



సింగరేణి సంస్థ యాజమాన్యం ఈపీ ఆపరేటర్ల పదోన్నతుల కోసం చర్యలు తీసుకోవాలని కోరుతూ మణుగూరు ఏరియా ఈపీ ఆపరేటర్ల ఆధ్వర్యంలో సోమవారం ఏరియా ఇన్‌చార్జి ఎస్వోటూ జీఎం వెంగళరావును స్థానిక జీఎం కార్యాలయంలో కలిసి సంతకాల సేకరణతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈపీ ఆపరేటర్లు మాట్లాడుతూ.. ఇప్పటికే ఈపీ ఆపరేటర్లకు సంబంధించి అర్హత పరీక్షలు నిర్వహించారని, ఏ గ్రేడు, బీ గ్రేడు ప్రమోషన్ ఆర్డర్ కాపీలు బ్యాక్ డేట్‌తో కలిపి వెంటనే ఆపరేటర్లకు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్డీ నాసర్‌పాషా, నరేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సంస్థ ప్రయోజనాలు దెబ్బతీసేలా అధికారుల ప్రవర్తన

**- మణుగూరు ఏరియా టీబీజీకేఎస్**

**ఇన్‌చార్జి నాగెల్లి వెంకటేశ్వర్లు**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 10 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో కొందమంది అధికారుల ప్రవర్తన సంస్థ ప్రయోజనాలను దెబ్బతీసేలా ఉందని ఏరియా టీబీజీకేఎస్ ఇన్‌చార్జి నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. కొంతమంది గని అధికారుల తీరువల్ల కార్మికుల్లో అశాంతి, అసహనం ఎక్కువవుతుందని, దాని వలన సంస్థ ప్రయోజనాలు దెబ్బతినే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కేపీయూజీ మైన్ మేనేజర్ కార్మికుల చట్టాలను అమలుచేయకుండా వ్యక్తిగతంగా కొత్తచట్టాలను అమలుచేస్తున్నారని ఆరోపించారు. కార్మికులపై కక్షసాధింపు చర్యలు ఎక్కువయ్యాయని, దీంతో కార్మికులు నిరాశ, నిస్పృహలకు లోనవుతున్నారన్నారు. ఇప్పటికైనా ఏరియా అధికారులు కేపీయూజీ గనిపై దృష్టిపెట్టాలని, ప్రశాంతమైన వాతావరణంలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు సాధించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

*అశ్వాపురం,జూన్10,ప్రభాతవార్త.*

పొంగులేటి శీనన్న సైన్యం మండల కన్వీనర్ ముత్తినేని శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా సోమవారం మండలపరిధిలోని సీతారామపురం లోని మానవీయ వృద్ధాశ్రమంలో మంచికంటికంటినగర్‌లోని ఆరీఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమంలో మణుగూరులోని అమ్మ-నాన్న వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముత్తినేని సుజాత జిల్లా మండల పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు షరీఫుద్దిన్ ఎస్‌కే ఖదీర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్కినపల్లి రమేష్ వెంకటనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన ఐటీడీఏ డీఈ మధుకర్

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 10 :*



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును ఐటీడీఏ పాల్వంచ డివిజన్ డీఈ మధుకర్ సోమవారం మణుగూరు ప్రజాభవన్(ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)లో కలిశారు. ఇటీవల ఐటీడీఏ పాల్వంచ డివిజన్ డీఈగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే పాయంను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేయాలి

**- మణుగూరు తహశీల్దార్‌కు ఎంసీపీఐ(యూ) నాయకుల వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 10 :*



రాష్ట్రప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని కోరుతూ ఎంసీపీఐ(యూ) ఆధ్వర్యంలో నాయకులు సోమవారం మణుగూరు తహశీల్దార్ రాఘవరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్‌ప్రభుత్వం ఏర్పడి 6నెలలు అవుతున్నా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చే పరిస్థితి లేదని అన్నారు. రాష్ట్రకమిటీ పిలుపులో భాగంగా తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. మణుగూరు మండల కమిటీ నాయకులు మేకల మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## పండ్లతోటల పెంపకం ఔత్సాహికులు దరఖాస్తు చేసుకోండి

*అశ్వాపురం,జూన్10,ప్రభాతవార్త.*

పండ్లతోటల పెంపకంపై ఆసక్తిగల మండలంలోని 24గ్రామపంచాయతీలలోని ఔత్సాహికులు గ్రామపంచాయతీల కార్యదర్శులకు లేదా ఫీల్డ్ అసిస్టెంట్లకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ జి వరప్రసాద్ తెలిపారు.మామిడి జామ జీడిమామిడి తైవాన్ జామ నిమ్మ బొప్పాయి నేరేడు పండ్లమొక్కలే కాక జామాయిల్ ఆయిల్ ఫామ్ మొక్కలు అందజేస్తామని తెలిపారు.

## వృద్ధులకు పాలు పండ్లు బ్రెడ్ పంపిణీ

*అశ్వాపురం,జూన్10,ప్రభాతవార్త.*



శ్రీ శివ కామేశ్వరి గ్రూప్స్ అధినేత దోనపాటి చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ దోనపాటి పిచ్చేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా సోమవారం మంచికంటి నగర్‌లోని ఆరీఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పాలు పండ్లు బ్రెడ్లు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధుల మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఆనందంగా వుందన్నారు. వారితో ముచ్చటించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

## ఐటీఐ ప్రవేశాలకు గడువు పెంపు

**- మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్, జిల్లా కన్వీనర్ బి.ప్రభాకర్**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 10 :*



జిల్లాలోని 2024-25 విద్యాసంవత్సరానికి గాను ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐల్లో వివిధ ట్రేడ్లలో ప్రవేశం కొరకు ధరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 14వరకు గడువు పెంచినట్లు మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్, జిల్లా కన్వీనర్ బి.ప్రభాకర్ తెలిపారు. ఆయన సోమవారం మణుగూరు ప్రభుత్వ ఐటీఐ కళాశాలలోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. విద్యార్థులు ఈ నెల 14వ తేదీ వరకు ఐటీఐలో ప్రవేశం కొరకు ధరఖాస్తులు చేసుకోవచ్చునని తెలిపారు. 10వ, 8వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు అందరూ ఐటీఐ కోర్సుల్లో ప్రవేశం పొందేందుకు ధరఖాస్తులు చేసుకోవడానికి 1 ఆగస్టు 2024 నాటికి 14 సంవత్సరాలు వయస్సు నిండిన వారు అర్హులన్నారు. ఆపై ఏ వయస్సు వారైన అర్హులే అన్నారు. ఆన్‌లైన్ ద్వారా వెబ్‌సైట్‌లో విద్యార్థులు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఒరిజినల్ సర్టిఫికేట్లు స్కాన్ చేసి వాటిని వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని ఆసక్తి, అర్హత కలిగిన విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

## ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు ఉచిత విద్య అందజేయాలి

**- మణుగూరు ఎంఈవోకు కర్నె రవి వినతి**

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 10 :** మణుగూరు మండలంలో తల్లిదండ్రులు లేని పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో విద్యాహక్కు చట్టం ద్వారా ఉచితంగా చదువుకునే అవకాశం కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ సమాజిక కార్యకర్త కర్నె



రవి సోమవారం ఎంఈవో వీరస్వామిని కలిసి వినతిపత్రం అందజేశారు. మండలంలోని ప్రైవేటు పాఠశాలల్లో తల్లిదండ్రులు చనిపోయిన పిల్లలతో పాటు ఎయిడ్స్, క్యాన్సర్ వ్యాధులతో బాధపడుతున్నవారి పిల్లలకు కూడా విద్యాహక్కు చట్టం ప్రకారం ఖాళీ అయిన స్థానాల్లో ఈ విద్యాసంవత్సరానికి తిరిగి పునరుద్ధరణ చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.

## విద్యాహక్కు చట్టం పటిష్టంగా అమలు చేయాలి: కామేష్



పాల్వంచ రూరల్, జూన్ 10 - (ప్రభాతవార్త):
విద్యాహక్కు చట్టం 2009ను పటిష్టంగా అమలు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని నాగారం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రత్యేక రాష్ట్రంలో విద్యను ఒక వ్యాపారంగా మార్చేసూనత రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ స్కూళ్లను మూసివేసే చర్యలకు గత పాలకులు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. మార్పుకోసం అధికారంలోకి వచ్చామని చెప్పకునే కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో విద్యాహక్కు చట్టం 2009ని పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయల భాస్కర్, నాగేంద్రబాబు, సాయి, నారకట్ల దుర్గాప్రసాద్, సిద్దుల సుధీర్‌లు పాల్గొన్నారు.

## 16, 17 తేదీల్లో ఉచిత సంపూర్ణ వ్యక్తిత్వ వికాస శిక్షణ



కొత్తగూడెం అర్బన్, జూన్ 10 - (ప్రభాతవార్త):
స్టూడెంట్స్ టీచర్స్ ఎడ్యుకేటర్స్ పేరెంట్స్ (స్టెప్) ఆధ్వర్యంలో ఈ నెల 16, 17 తేదీల్లో సంపూర్ణ వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని స్టెప్ నిర్వాహకులు కోరారు. సోమవారం సాయంత్రం బస్టాండ్ సమీపంలోని ప్రకృతి ఆశ్రమంలో ఏర్పాటు చేసిన జిల్లా కార్యనిర్వహణ కమిటీ సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ నెల 16, 17 తేదీల్లో ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాలో ఈ ఉచిత శిక్షణతో పాటు వసతి, భోజన సౌకర్యం, మెటీరియల్, సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతుందని అన్నారు. సామాన్యున్ని శక్తివంతంగా మారనచడం ఎలా అనే కార్యక్రమంలో భాగంగా సామాజిక స్పృహతో కూడిన శక్తివంతమైన నాయకులను తయారు చేయడమే లక్ష్యంగా ఈ రెండు రోజుల శిక్షణ తరగతులు ఉంటాయని, ఆసక్తి ఉన్న 9963188715వ 9550479388 నంబర్లకు సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు, బత్తుల కృష్ణయ్య, సుగుణారావు, సభ్యులు ఎండీ ముస్తఫా, శంకర్, మొక్కల రాజశేఖర్, గద్దం రాజశేఖర్, సురేష్ నాయక్‌లు పాల్గొన్నారు.

## భోజన కార్మికులకు పెండింగ్ వేతనాలు, బిల్లులు చెల్లించాలి

కొత్తగూడెం అర్బన్, జూన్ 10 - (ప్రభాతవార్త):




మధ్యాహ్న భోజన కార్మికులకు నాలుగు నెలల పెండింగ్‌లో ఉన్న వేతనాలు, బిల్లులు చెల్లించాలని, సీఎం ఇచ్చిన హామీలు అమలు చేయాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సీఐటీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పద్మ, సుల్తానాలు డిమాండ్ చేశారు. సోమవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ... పాఠశాలలో రాగిజావాకు అధనంగా బడ్జెట్ కేటాయించాలని, గ్యాస్ సిలిండర్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలని, పాఠశాలలు పునఃప్రారంభం అవుతున్నందున వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో వెంకట నరసమ్మ, రాణి, రామలక్ష్మి, నజ్మా, సావిత్రి, క్రాంతి, సుష్మిత, అరుణ, రమాదేవి, ఈశ్వరమ్మలు పాల్గొన్నారు.

## బీజేపీ శ్రేణుల సంబురాలు



చండ్రుగొండ, జూన్ 10 - (ప్రభాతవార్త):
దేశ ప్రధానిగా మోదీ మూడోసారి పగ్గాలు చేపట్టడం పట్ల బీజేపీ పార్టీ శ్రేణులు మండలంలోని వెంకటియాతండాలో సోమవారం సంబురాలు జరుపుకున్నారు. మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మోదీ నాయకత్వంలో దేశం మరింత అభివృద్ధిన సాధిస్తుందని, నాయకుల ఆశాభావం వ్యక్తం చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గుగులోత్ శ్రీను, మోహన్‌నాయక్, నాగేశ్వరరావు, శ్రీనివాస్‌నాయక్, చందర్‌లు పాల్గొన్నారు.

## ఆడబిడ్డలకు సదుపాయాలు కల్పించాలి : ప్రొఫెసర్ వాసవీ కీరో



చండ్రుగొండ, జూన్ 10 - (ప్రభాతవార్త):
అడవులనే నమ్ముకొని జీవనం సాగించే ఆదివాసీ ప్రజలకు



ప్రభుత్వాలు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆలిండియా గిరిజన ఫోరం నాయకురాలు, జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ వాసవికీరో అన్నారు. మండలంలోని బెండాలపాడు పంచాయతీ శివారులోని కనకగిరి అటవీ ప్రాంతంలో ఎర్రబోడులో నివాసం ఉంటున్న ఆదివాసీ గూడాన్ని సందర్శించారు. సమాజం ఆధునికంగా కొత్తపుంతలు తొక్కుతున్నా ప్రస్తుత తరుణంలో సదుపాయాలకు దూరంగా ఆదివాసీలు జీవనం సాగించడం దురదృష్టకరమని అన్నారు. విద్యుత్, తాగునీరు, రోడ్లు, విద్య, వైద్య సదుపాయాలు లేని దయనీయమైన పరిస్థితిలో ఆదివాసీల జీవనం సాగడం సరికాదన్నారు. 2021లో ఈ ప్రాంతంలో రేంజర్ హత్య జరగడం దురదృష్టకరమని, అయితే ఆ హత్య కేసులో నిందితులెద్దరికి శిక్ష పడిన విషయాన్ని ఆమె ప్రస్తావించారు. హత్యను సాకుగా చూపుతు ఆదివాసీలు పోడు వ్యవసాయం చేసుకుంటున్న భూములను లాక్కోవడం సరికాదన్నారు. వలస ఆదివాసీలకు స్థానిక ఆదివాసీ సంఘాలు స్వచ్ఛంద సంస్థలు సహకారం అందించాలని కోరారు. ఆమె వెంట అఖిలభారత రైతు కూలీల సంఘం జాతీయ అధ్యక్షుడు వేములపల్లి పాల్గొన్నారు.

## నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

కొత్తగూడెం, జూన్ 10 - (ప్రభాతవార్త):
రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం ఏడు గంటలకు హైదరాబాద్‌లోని తన నివాసం నుంచి రోడ్డు మార్గం ద్వారా బయల్దేరుతారు. ఉదయం 11 గంటలకు కొత్తగూడెం చేరుకుంటారు. అనంతరం కొత్తగూడెంలోని ఐడీవోసీ కార్యాలయంలో జిల్లా అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షిస్తారు. మధ్యాహ్నం 1.30 గంటలకు కొత్తగూడెం నుంచి బయల్దేరి రోడ్డు మార్గం ద్వారా ఖమ్మంకు చేరుకుంటారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## ఇంటింటి నల్లా సర్వే ప్రారంభం



చుంచుపల్లి, జూన్ 10 - (ప్రభాతవార్త):
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారుల సూచనలతో మండలంలో సోమవారం నుంచి ఇంటింటి నల్లా సర్వే కార్యక్రమం ప్రారంభించారు. ఎంపీడీవో వాసిరెడ్డి అశోక్‌కుమార్, ఎంపీవో గుంటి సత్యనారాయణలు మండలంలోని బాబూక్యాంప్, ఎన్‌కేనగర్, చుంచుపల్లి తండా, నందా తండా పంచాయతీల్లో జరుగుతున్న నల్లా సర్వేను పరిశీలించి సూచనలు చేశారు. వారం రోజుల్లో ఈ సర్వే పూర్తి కావాల్సి ఉన్నందున పంచాయతీ కార్యదర్శులు, బిల్ కలెక్టర్, పంచాయతీ ఇతర లైన్ డిపార్ట్‌మెంట్ల సహకారంతో ప్రతీ ఎనమరేటర్‌కు 400 ఇండ్ల సర్వే లక్ష్యంగా ఇవ్వడం జరిగిందని, శనివారం లోపు సర్వేను పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు.

## మంజూరైన పట్టాలు ఇప్పించాలని కలెక్టర్‌కు వేడుకోలు



లక్ష్మీదేవిపల్లి, జూన్ 10 - (ప్రభాతవార్త):
మేమంతా గిరిజన రైతులం... పోడు భూములపైనే ఆధారపడి జీవిస్తున్నాం... మా పేరు మీద మంజూరైన పట్టాలను మాకు ఇప్పించండి మేడం... మీరైనా దయ చూపించండి అంటూ రైతులు వేడుకున్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నామని, ఐదు దశాబ్దాల కాలం నుంచి ఈ ప్రాంతంలో సాగు చేసుకుంటున్నామని, మా భూములపై మాకుహక్కు కల్పించాలని కోరుతున్నారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన



ప్రజావాణిలో రేగళ్ల పంచాయతీలోని గిరిజన రైతులు కలెక్టర్‌ను కలిశారు. కొంతమందికి పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చి తమకు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని, తమకు న్యాయం చేయాలంటూ వేడుకున్నారు. సర్వే నంబర్ 122లో ఉన్న అటవీ భూములను, గిరిజనులు సాగు చేసుకుంటున్న క్రమంలో అప్పట్లో ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూ, పోలీస్ ఫారెస్టు శాఖల త్రిసభ్య కమిటీ వేసి ప్రత్యేక సర్వే చేయించి సుమారు 500 మందికి పైగా గిరిజన రైతులకు పట్టా దారుర పాస్ పుస్తకాలు ఇచ్చేందుకు శ్రీకారం చుట్టారు. అయితే అప్పటి టీఆర్ఎస్ నాయకుల పెత్తనంతో పట్టాదారు పాస్ పుసనతకాలను కొంత మంది రైతులకు ఇచ్చి చేతులు దులుపుకున్నారని, మా పేరు మీద ఉన్న పట్టాలు ఇచ్చేందుకు అధికారులు కూడా ఎందుకు చొరవ చూపడం లేదని, సమగ్ర విచారణ జరిపించి న్యాయం చేయాలని కోరారు. జిల్లా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవ చూపించి తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

# సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలిః కలెక్టర్

*కొత్తగూడెం కలెక్టరేట్, ప్రభాతవార్త:*

ప్రజావాణిలో వచ్చిన విజ్ఞప్తుల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ

ప్రాంతాల వారు అందించిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.



వాటిపై విచారణ నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు వాటిని ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యాచందన, డీఆర్‌వో రవీంద్రనాథ్ పాల్గొన్నారు.

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులుః

-పినపాక మండలం సీతంపేటకు చెందిన శ్రీను తను ఆర్థికంగా వెనుకబడిన దివ్యాంగుడిని అని ఉద్యోగాన్ని కల్పించాలని కొరుతు ఇచ్చిన దరఖాస్తును పరిశీలించి ఉపాధి కల్పనాధికారి పంపించారు. .



-అశ్వాపురం మండలం చింతిర్యాల గ్రామానికి చెందిన తోట శ్రీనివాసరావు తన భూసమస్యపై అందించిన దరఖాస్తును విచారణ నిర్వహించాలని అశ్వపురం తహసిల్దార్‌కు పంపించారు.

-పాతకొత్తగూడెంకు చెందిన షేక్ అల్తాఫ్ మున్సిపాలిటి పరిథిలోని వార్డునంబర్ 2లోని తన ఇంటిని ఆక్రమించుకున్నాడని ఇచ్చిన దరఖాస్తును విచారించాలని కొత్తగూడెం తహసిల్దార్‌కు ఎండార్స్ చేశారు.

-చంద్రుగొండకు చెందిన వజ్రాల వీరారెడ్డి తన వ్యవసాయభూమి దారి విషయంలో కోర్టు ఉత్తర్వులను కొందరు ఉల్లంఘిస్తు డొంకరోడ్డును దున్నేస్తున్నారని ఇచ్చిన దరఖాస్తును విచారణ చేయాలని చంద్రుగొండ తహసిల్దార్‌కు పంపించారు. .

- పాల్వంచలో ఇళ్లపై నుంచి వెళ్తున్న 33కేవీ విద్యుత్‌లైన్లను స్థానికులకు ఇబ్బంది లేకుండా చాలావరకు గతంలో తొలగించారని తమ ఇంటిపై నుంచి వెళ్తున్న విద్యుత్‌లైన్ మాత్రమే పెండింగ్‌లో ఉందని గాంధీనగర్ ఏరియాకు చెందిన కె.సులోచన ఇచ్చిన దరఖాస్తును ఎన్‌పీడీసీఎల్‌కు ఎండార్స్ చేశారు.

- ఇల్లెందు మండలం బొంబాయి తండాకు చెందిన బానోత్ సునీత పట్టా ఉన్న తన పోడుభూమిని అటవీ అధికారులు తీసుకున్నారని తిరిగి ఇప్పించాలని ఇచ్చిన దరఖాస్తును ఆ శాఖ జిల్లా అధికారికి ఎండార్స్ చేశారు.

- కలెక్టరేట్‌లో ఐదేళ్లు పనిచేశానని తన పిల్లల



ఆరోగ్య పరిస్థితుల కారణంగా కొద్ది రోజులుగా పనికి రాలేకపోయానని తిరిగి తనకు పనిని కల్పించాలని స్వాతి అనే మహిళా ఇచ్చిన దరఖాస్తును ఐడీఓసీ

పరిపాలనాధికారి ఎండార్స్ చేశారు.

- మణుగూరు మండలం తోగ్గూడెంకు చెందిన వాసం రామదాసు తన భూమిని ఇతరులు ఆక్రమించారని తన వారసత్వభూమిని తిరిగి ఇప్పించాలని ఇచ్చిన దరఖాస్తుపై విచారణ చేయాలని ఆర్డీవో భద్రాచలంకు పంపించారు.

# తీన్మార్ మల్లన్న ఒక వ్యక్తి కాదు శక్తి... ప్రశ్నించే గొంతుక

## - డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు

*పాల్వంచ, జూన్ 10 - ప్రభాతవార్త:*

తీన్మార్ మల్లన్న ఒక వ్యక్తి కాదని, శక్తి అని, ప్రశ్నించే గొంతుక అని డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. నల్గొండ - ఖమ్మం - వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాల అభ్యర్థిగా పోటీ చేసిన తీన్మార్ మల్లన్న ఘన విజయం సాధించడాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబురాలు నిర్వహించారు. మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేశారు. స్వీట్లు పంచిపెట్టారు. పెద్ద ఎత్తున బాణసంచా కాల్చారు. విజయోత్సవ సంబురాలు నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ జిందాబాద్, రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి, పొంగులేటి, తుమ్మల, భట్టి, రేణుకా చౌదరి, రఘురాంరెడ్డి, తీన్మార్ మల్లన్న, కొత్వాల నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో అన్నింటిలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిందని,ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, ఎస్‌ఏ జలీల్, అయితా గంగాధర్, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, బాలినేని నాగేశ్వరరావు, బత్తుల వెంకటేశ్వరరావు, కనగాల నారాయణ, చౌగాని పాపారావు, చింత నాగరాజు, వెంకటేశ్వర్లు, వాసుమల్ల సుందర్‌రావు, దొప్పలపూడి సురేష్, రమేష్, గంగిరెడ్డి భువన సుందర్‌రెడ్డి, నల్లమల సత్యం, శనగ రాంచందర్‌రావు, చాంద్‌పాషా, పాబోలు నాగేశ్వరరావు, వజ్జల రాము, పులి సత్యనారాయణ, శిరసాని రమణ , సత్తార్, శాంతివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో సంబురాలు

*పాల్వంచ, జూన్ 10 - ప్రభాతవార్త:*

బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబురాలు నిర్వహించారు. దేశంలో మూడో సారి ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా బీజేపీ నియోజకవర్గ కో కన్వీనర్ బుడగం రవికుమార్ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. బాణసంచా పేల్చారు. అందరికీ స్వీట్లు పంచిపెట్టారు. దేశ ప్రజలందరి అభ్యున్నతికి ఈ శక్తివంతమైన భారతదేశ నిర్మాణం ఒకనక మోడీతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, వీరన్న, కాల్వ ప్రసాద్, సుధాకర్, శ్రీనివాస్, నాయుడు, రహీం, సలీం, జనసేన నాయకులు సత్యనారాయణ, వైకుంఠం పాల్గొన్నారు.



# మోడీ మూడోసారి ప్రమాణ స్వీకారం - రాజాపేటలో సంబరాలు

*రాజాపేట ప్రభాతవార్త:*

భారత ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ మూడవ సారి ఆదివారం ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా రాజాపేట గాందీ చౌరస్తాలో వేడుకలు చేసారు. తెలంగాణలో ఎంపీగా గెలిచిన గంగాపురం కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు కేంద్ర మంత్రి పదవి కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీ ఘనంగా సంబరాలు చేసారు. స్వీట్లు పంపిణీ చేసి బాణసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్, మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు, మాజీ మండల అధ్యక్షులు బాల్ రెడ్డి, గండ్ల నర్సింగరావు, చల్మనపల్లి లక్ష్మణ్, జన సిద్ధులు, చిగుళ్ల బీరయ్య, బిర్రు సురేష్, దిడ్డి సత్యనారాయణ,



కోయ మధు, సట్టు రవీందర్, సంగం మధు, సంగం వేణు, శ్రీహరి, సదబోయిన శంకర్, భుక్య శ్రీను, పూస రాజు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు...




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ

# కూలీలైన్‌లో అంగన్‌వాడీ బడిబాట



*కొత్తగూడెం మున్సిపాలిటీ, జూన్ 10 - ప్రభాతవార్త:*

మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డు కూలీలైన్‌లో అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ వై.శ్రీనివాసరెడ్డి, ఏసీడీపీవో అరుణకుమారిలు పాల్గొని ప్రారంభించారు. ఐదు సంవత్సరాల్లోపు పిల్లలను అంనగ్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని అన్నారు. అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా అందించే పౌష్టికాహారం, గుడ్లు, పాలు, బాలామృతం తదితర వాటిని వివరించారు. ఈ కార్యర్రకమంలో సూపర్‌వైజర్ శారద, టీచర్లు గోగి రాధ, రజిని, ఆయాలు తులసీ, అనసూర్య, వార్డు పెద్దలు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జీఎంకు వినతి



*రుద్రంపూర్, జూన్ 10 - ప్రభాతవార్త:*

సింగరేణి సంస్థలో ఈపీ ఆపరేటర్ పోస్టులు ఈ నెల 18న ఇంటర్వ్యూలు ఉన్నందున అభ్యర్థులకు వారం రోజులు శిక్షణ ఇచ్చిన తర్వాత ఇంటర్వ్యూలు నిర్వహించాలని ఏఐటీయూసీ నాయకులు కోరారు. సోమవారం ఏరియా జీఎం శాలెంరాజును కలిసి వినతి పత్రం అందించారు. ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జి. వీరస్వామి, కే.రాములు, గట్టయ్య, శ్రీనివాస్, హుమాయున్ తదితరులు పాల్గొన్నారు.

# విత్తన దుకాణాల్లో టాస్క్‌ఫోర్స్ తనిఖీలు

*జూలూరుపాడు, జూన్ 10 - ప్రభాతవార్త:*



మండలంలోని విత్తన దుకాణాల్లో టాస్క్‌ఫోర్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఇల్లెందు సహాయ వ్యవసాయ సంచాలకులు వాసవీరాణి టాస్క్‌ఫోర్స్‌లో భాగంగా మండలంలోని వెంగన్నపాలెం, కొమ్ముగూడెం, గుండెపుడి గ్రామాల్లో ఉన్న విత్తన దుకాణాలు తనిఖీ చేశారు. విత్తన స్టాక్‌తో పాటు ఉండాల్సిన పత్రాలు, రైతులకు విత్తనాలు అమ్మిన రిజిస్టర్లు, బిల్ బుక్స్ తనిఖీ చేశారు. అదే విధంగా రైతులు ఒకే రకం విత్తనాలు కోసం పడిగాపులు పడకుండా అన్ని రకాల విత్తనాలు కొనుగోలు చేయాలని, మంచియాజమాన్య పద్దతులు పాటిస్తే ఏ రకం విత్తనాలు అయినా దిగుబడివస్తాయని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో రఘుదీపిక ఉన్నారు.

## వైరా రిజర్వాయర్ ఆయకట్టు
# కాల్వలు సత్వరమే మరమ్మత్తులు చేయాలి



వైరా, జూన్10,ప్రభాతవార్త: వైరా మండలంలో వైరా రిజర్వాయర్ ఆయకట్టు, సాగర్ ఆయకట్టు పరిధిలో ఉన్న కాల్వలు సత్వరమే మరమ్మత్తులు చేపట్టాలని తెలంగాణ రైతు సంఘం, రిజర్వాయర్ ఆయకట్టు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో వైరా ఇరిగేషన్ శాఖ కార్యాలయం ఎదుట రైతులు ధర్నా నిర్వహించి ఇరిగేషన్ డిఈ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ ఆయకట్టు ప్రధాన కాల్వలు, పంట కాల్వలు నీరు ప్రవహించే పరిస్థితి లేదని,ప్రతి సంవత్సరం రైతులు తమ పంటను కాపాడుకోవడానికి వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వచ్చిందన్నారు. వైరా రిజర్వాయర్ పూర్తిస్థాయిలో నిండిన తర్వాత కాల్వలు మరమ్మత్తు చేసేదాన్ని కంటే వర్షాలు కురవక ముందు ప్రధాన కాల్వల్లో పేరుకుపోయిన మట్టి, ఇతర వ్యర్థాలు, తొలగించుటం ఈజీగా ఉంటుందని అన్నారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో ఉపాధిహామీ పథకం అమలు రద్దు కావడంతో పంట కాల్వలు ఉపాధిహామీ పథకంలో భాగంగా బాగు చేసే అవకాశం లేకుండా పోయిందని, అవసరమైన మేరకు నిధులు కేటాయింపు చేసి సాగర్ ఆయకట్టు, వైరా రిజర్వాయర్ ఆయకట్టు కాల్వలు సత్వరమే బాగు చేయాలని డిమాండ్ చేశారు. డిఈ శ్రీనివాసరావు మాట్లాడుతఊ పై అధికారులతో మాట్లాడి కాల్వలు సత్వరమే బాగు చేయుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వనమా చిన్న సత్యనారాయణ, వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, రైతు సంఘం నాయకులు హరి వెంకటేశ్వరరావు, బెజవాడ వీరభద్రం, మాడపాటి మల్లికార్జున్, పల్లెబోయిన కృష్ణ, బాజ్జోజ్ రమణ, పారుపల్లి శ్రీనాధ్, సంక్రాంతి నర్సయ్య, సంక్రాంతి పురుషోత్తం, పాసంగులపాటి చలపతిరావు, రైతులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## అభివృద్ధి కార్యక్రమాలకు స్థలాలు సేకరణ



### పరిశీలించిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

వైరా, జూన్10,ప్రభాతవార్త: వైరా నియోజకవర్గ కేంద్రంలో వైరా మున్సిపాలిటీ పరిధిలో వివిధ ప్రభుత్వ సంస్థల కొరకు స్థల పరిశీలన చేశారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో వివిధ ప్రభుత్వ రంగ సంస్థలకు గాను అభివృద్ధి కార్యక్రమాలకు స్థల సేకరణ కొరకు అధికారులతో కలిసి ప్రభుత్వ స్థలాలను పరిశీలించి శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, తద్వారా వైరా నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి, నర్సింగ్ కాలేజి, పారా మెడికల్, డిగ్రీ కాలేజి, ఇంటర్నేషనల్ స్కూల్స్, నిర్మాణం కోసం భూసేకరణ చేస్తున్నామని, తద్వారా వైరా నియోజకవర్గ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని, కాబట్టి త్వరితగతిన వీటి పనులను ప్రారంభిస్తామని పూర్తిగా నిర్మాణం అయిపోయాక ప్రజలకు అంకితం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సన్మానించిన నాయకులు



తుర్కపల్లి ప్రభాతవార్త: వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా విజయం సాధించిన తీన్మార్ మల్లన్నను సోమవారం తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామానికి చెందిన జిల్లా నాయకుడు ఎరుకల వెంకటేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి హైదరాబాద్‌లోని క్యూ న్యూస్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా కో ఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు దేవరుప్పల మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి గుంటి మల్లేశ్ యాదవ్, సీనియర్ నాయకుడు ధానబోయిన మల్లేషం, పాల ఉత్పత్తి దారుల ంఘం చైర్మన్ జిట్ట కిషన్ యాదవ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దానబోయిన నవీన్, బూత్ అధ్యక్షుడు గాజె మల్లేశం, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు కోడారి పరమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఆకర్షణలుగా నిలిచిన చిన్నారి సాంస్కృతిక భరత నాట్యం

రాజాపేట ప్రభాతవార్త: రాజాపేట మండల కేంద్రంలో నేస్తం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవం ముగింపు సందర్భంగా చిన్నారి కాసోజు సంస్కృతి చేసిన భరతనాట్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నేస్తం సభ్యులతో ఒకరైన కాసోజు శ్రవణ్ రాధ దంపతులు కూతురు అయిన సంస్కృతి చేసిన భరతనాట్యం ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యతో పాటు పాల్గొన్న భక్తజనులందరికీ మన్ననలు



పొందింది. భువనగిరికి చెందిన రమేష్ వద్ద భరతనాట్యం నేర్చుకుందని తల్లిదండ్రులు చెప్పారు. కొటో తరగతి జీనియస్ పాఠశాలలో చదువుతున్న ఈ చిన్నారి ప్రదర్శన అందరిని ఆశ్చర్యానికి గురిచేసి శభాష్ అనిపించుకుంది. అర్చకులు సైతం ఆ కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా ఆశీర్వచనం చేశారు.

## 21వ సారి అన్నదాత పాల చైర్మన్‌గా ఎన్నికైన ఆర్కాల గాల్ రెడ్డి



రాజాపేట ప్రభాతవార్త: రాజాపేట మండం చల్లూరు గ్రామంలోని మదర్ డైరీ పరిధిలోని అన్నదాత పాలసొసైటీ చైర్మన్‌గా ఆదివారం 21వ సారి ఆర్కాల గాల్ రెడ్డి ఎన్నికయ్యారు. నూతన డైరెక్టర్లుగా దర్మ యాదగిరిరెడ్డి, దొడ్డి కృష్ణలు ఎన్నికయ్యారు. డైరెక్టర్లు వారిని అభినందించి సత్కరించారు.

## ఎంబిబిఎస్‌లో ఉత్తీర్ణురాలైన అమూల్యను సత్కరించిన ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య



రాజాపేట ప్రభాతవార్త: రాజాపేట మండల కేంద్రానికి చెందిన సిద్ధు సునీతల కూతురు అయిన చట్లపల్లి అమూల్య ఎంబిబిఎస్‌లో ఉత్తీర్ణురాలు కావడంతో ఆదివారం ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేకంగా అభినందించి శాలువాతో సత్కరించారు. నాలుగు సంవత్సరాల క్రితం ఎంబిబిఎస్ ప్రవేశ పరీక్షలో ఎంపికైన చాట్లపల్లి అమూల్యను బీర్ల ఐలయ్య అప్పట్లో అభినందించి నగదు బహుమతి అందజేశారు. బీర్ల ఐలయ్య ఇచ్చిన స్ఫూర్తితో ఉత్తమ ర్యాంకుతో ప్రభుత్వ కాలేజీలో చదివి ఉత్తీర్ణురాలైన చాట్లపల్లి అమూల్యను తిరిగి బీర్ల ఐలయ్య శాల్వాతో సత్కరించి ప్రశంసించారు. ఈయన వెంట రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, తాజా మాజీ ఉపసర్పంచి బెజగం రాజేశ్వర్ గుప్తా, పట్టణ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, నమిల కేదారి గౌడ్, అంకతి బాలయ్య, పాల్గొన్నారు.

## గొల్లపూడి వృద్ధాశ్రమంలో అన్నదానం



వైరా, జూన్10,ప్రభాతవార్త: వృద్ధాశ్రమాల్లోని వృద్ధులకు అన్నదానం చేయడం తమ పూర్వికులకు చేసినట్లుగా భావించాలని లయన్స్‌క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. గొల్లపూడి వృద్ధాశ్రమం నందు వృద్ధుల మధ్య డాక్టర్ మోదుగు బాలు పుట్టినరోజు పురస్కరించుకొని వృద్ధులకు అన్నదానం చేసిన సందర్భంగా మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమ పుట్టినరోజు లేదా పెళ్లిరోజు ఏదైనా ఇతర విశేషమైన రోజుల్లో సేవా కార్యక్రమాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, సభ్యులు రంగా సత్యనారాయణ, ఫిజియోథెరఫిస్ట్ డాక్టర్ మోదుగు బాలు, రంగా వాసవి, రంగా సౌమ్య, స్వామిదాస్, వెంకట్రావమ్మ, సుజాత, ప్రణవి, ప్రైసి, రవి, నరేష్, భద్రం, వంశీ, ఉపేందర్, ఆశ్రమ నిర్వాహకులు విజయ, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

వైరా, జూన్10,ప్రభాతవార్త: భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) పార్టీ వైరా పట్టణ సభ్యులకు ఈ నెల11, 12 తేదీల్లో స్థానిక పార్టీ కార్యాలయం బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో నిర్వహిస్తున్న రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని సిపిఐ(ఎం) వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్ కోరారు. ఈ రాజకీయ శిక్షణా తరగతుల్లో నున్నా నాగేశ్వరరావు, బొంతు రాంబాబు, చలమల విఠల్, బోడపట్ల రవీందర్, క్లాసులు బోధిస్తారని ఒక ప్రకటనలో తెలిపారు. కావున పార్టీ సభ్యులందరూ సకాలంలో రాజకీయ శిక్షణా తరగతులకు హాజరు కావాలని కోరారు.

# చెన్నూరులో బడిబాట ర్యాలీ



**కల్లూరు, జూన్ 10, ప్రభాతవార్త**

బడి బాట కార్యక్రమంలో భాగంగా కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో సోమవారం భారీ ర్యాలి నిర్వహించారు. ఈ ర్యాలీను కల్లూరు మండల విద్యాశాఖ అధికారి దామోదర్ ప్రసాద్ ప్రారంభించారు. మండల బడిబాట ప్రచార బైక్ యాత్ర చేస్తున్న దంతాల సుధాకర్ తన బడిబాట బైక్‌తో పాల్గొని గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సౌకర్యాలను, విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిస్తూ ఆటపాటలతో కూడిన గుణాత్మక విద్య కేవలం ప్రభుత్వ పాఠశాలల్లోనే లభిస్తుందని, అందరూ తల్లిదండ్రులు ఆలోచించి తమ పిల్లలను చెన్నూరులోని ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే చేర్పించాలిన కోరారు. ఎంఈఓ మాట్లాడుతూ ఈ విధంగా గ్రామపంచాయితీ పరిధిలోని పాఠశాలలు అన్ని కలిసి ఇలా నిర్వహించడం అభినందనీయం అని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పోట్రు మధును అభినందిస్తూ చెన్నూరు, రావికంపాడు, వెంకట్రాంపురం గ్రామాల్లోని విద్యార్థులను మీ ఊరి ప్రభుత్వ బడిలోని చేర్పించండి అన్ని రకాల మౌలిక సదుపాయాలు ప్రభుత్వ బడిలో ఉన్నాయని అధిక విద్యార్హతలు, అనుభవం అంకితభావం ఉన్న ఉపాధ్యాయులు ఉన్నారని, కాబట్టి మీ పిల్లల్ని ప్రభుత్వం చేర్పించాలని కోరారు. చెన్నూరు స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం మధు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అనేక సదుపాయాలు ఉన్నాయని, అంకితభావం గల ఉపాధ్యాయులు ఉన్నారని, మీ పిల్లలకు గుణాత్మక విద్యను మేము అందిస్తామని తల్లిదండ్రులకు హామి ఇచ్చి మీ పిల్లలను మా పాఠశాలలో చేర్పించండి అని కోరారు. అదే విధంగా చెన్నూరు హరిజనవాడ హెచ్ఎం బి. నాగు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో గుణాత్మక విద్య లభిస్తుందని ఒత్తిడి లేని ఆటపాటలతో కూడిన బోధన జరుగుతుందని మీ పిల్లలను మా పాఠశాలలో చేర్పించాలని కోరారు. చెన్నూరు ప్రాథమిక పాఠశాల హెచ్ఎం కె. క్రాంతికుమారి, వెంకటాపురం హెచ్ం వై. అప్పారావు, రావికంపాడు హెచ్ఎం పద్మ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం మధు, చెన్నూరు గ్రామపంచాయితీ సెక్రటరి, ఉపాధ్యాయులు పి. నాగేశ్వరరావు, ఆలి, వి. అప్పారావు, బి. నాగు, కె. క్రాంతికుమారి, పద్మ, చెన్నూరు గ్రామంలో అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## పడేకసిన పారిశుద్ధ్యం... పట్టించుకోని అధికారులు...



**కల్లూరు, జూన్ 10, ప్రభాతవార్త**


కల్లూరు మండలంలో పారిశుద్ధ్యం పడకేసింది. మండలంలో పారిశుద్ధ్య పనులు నామమాత్రంగా సాగుతున్నాయని, అయినా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. కల్లూరు గ్రామ పంచాయితీలో మురుగు నీరు పోని డ్రైనేజీలు, ఎక్కడ చెత్త అక్కడే వేస్తూ, వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున కల్లూరు ప్రజల బ ్ య ం ్ర బ ా ం త ్ ం ల క ్ ం గురవుతున్నారు. ఇలా ఉండగా గ్రామపంచాయితీలోని మిషన్ భగీరథ వాటర్ ఆకు పచ్చ రంగును తలపిస్తూ, ఆ నీరు తాగితే ఏ రోగాలు వస్తాయో అని పిల్లలు, పెద్దలు భయపడుతున్నారు. ఈ రోడ్లపై కుప్పలు కుప్పలుగా చెత్తా చెదారం ఉండటం వలన, దోమలు ఇప్పుడే మొదలయ్యాయని, పంచాయితీ సిబ్బందికి తెలియజేసినా నామ మాత్రంగానే పనులు జరుగుతున్నాయని కల్లూరు గ్రామ ప్రజలు వాపోతున్నారు.



## ఆటా అవార్డు అందుకున్న వెనిగళ్ళ రవికుమార్

**తల్లాడ, జూన్ 10, ప్రభాతవార్త**

గ్లోబల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు (ప్రెసిడెంట్) వెనిగళ్ళ రవికుమార్‌కు ఆటా అవార్డు వరించింది. అమెరికాలోని అట్లాంటా నగరంలో జరుగుతున్న




ప్రతిష్ఠాత్మకమైన 18వ మహాసభల సందర్భంగా ఆటా ప్రెసిడెంట్ మధు బొమ్మినేని చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. వెనిగళ్ళ తల్లాడ మండలంలో ఎక్కువ మందికి ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేశారు. చేతన గ్లోబల్ ఫౌండేషన్ ద్వారా అమెరికా, భారతదేశంతో పాటు ఏడు దేశాల్లో స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తూ, విద్య, వైద్యం, మహిళా సాధికారిక, పర్యావరణ, వివిధ కార్యక్రమాల గుర్తించి ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును ఆయనకు అందించారు. ఈ సందర్భంగా వెనిగళ్ళ మాట్లాడుతూ ఈ అవార్డును చేతన ఫౌండేషన్‌లో అంకితభావంతో పనిచేస్తున్న ప్రతి వాలంటరీకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు.

## ఆహ్లాదకరంగా చంద్రుపట్ల గ్రామపంచాయతీ పల్లె ప్రకృతి వనం




**కల్లూరు, జూన్ 10, ప్రభాతవార్త**

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తగా మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామపంచాయితీలో పల్లె ప్రకృతి వనం ఆహ్లాదకరంగా ఉందంటూ గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో ఉన్న రోడ్లు, డొంకలు, డ్రైన్లు శుభ్రపరుస్తూ, చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు



నాటుతూ ప్రతి మొక్కకు రక్షణగా మెస్సులు, కంచె ఏర్పాటు చేశారని తెలిపారు. చంద్రుపట్ల గ్రామ పంచాయితీలో రోడ్లకు ఇరువైపులా వర్షపు నీరు ఆగకుండా, డ్రైన్లు శుభ్రం చేయడం, ట్రాక్టర్‌తో పారిశుద్ధ్య డంపింగ్ యార్డ్‌కి తరలించడం, సీజనల్ వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తగా, అన్ని చర్యలు పంచాయితీ సిబ్బంది తీసుకుంటుందని, మాకు గ్రామ ప్రజలు కూడా సహాయ సహకారాలు అందిస్తున్నారని, జూన్ నెలలో జరిగే హరితహారం కార్యక్రమానికి సుమారు ఆరు వేల మొక్కలు సిద్ధంగా ఉంచామని గ్రామ సెక్రటరి బానోత్ యుగంధర్ తెలిపారు.

## వివాహ విందు వేడుకలో పాల్గొన్న మంత్రి తుమ్మల



**కల్లూరు, జూన్ 10, ప్రభాతవార్త**

పట్టణానికి చెందిన క్రిసెంట్ ఫార్మా అధినేత ఎస్‌కె. జానిమియా ద్వితీయ కుమారుడి వివాహ రిసెప్షన్ వేడుకల్లో రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం రాత్రి హైద్రాబాద్‌లో జరిగిన ఈ వేడుకల్లో ఫార్మా అధినేత జానిమియా, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, స్థానిక ప్రముఖులు డాక్టర్ పైడిపల్లి రాధాకృష్ణమూర్తి, దోసపాటి భాస్కర్‌రావు, చారుగుండ్ల వెంకటేశ్వరరావు, ఎమ్మడి పెద్ద భద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలి : ఎమ్మెల్యే



**వేంసూరు, జూన్ 10, ప్రభాతవార్త:**

ప్రజలకు అధికారులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ అన్నారు. సోమవారం ఆమె వేంసూరు ఎండివో కార్యాలయాన్ని మరియు తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె కార్యాలయాల్లోని రికార్డులను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే రాఘమయి అధికారులతో మాట్లాడుతూ గ్రామాల నుండి ప్రజలు వారి వారి సమస్యల పరిష్కారానికి వస్తారని మీరు వారికి అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషిచ చేయాలని సూచించారు. ఆమె వెంట కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

## మంత్రి ఈటలను కలిసిన దిరిశాల



**తల్లాడ, జూన్ 10, ప్రభాతవార్త**

మల్కాజ్‌గిరి నుండి పార్లమెంట్ సభ్యుడిగా విజయం దక్కించుకున్న ఈటెల రాజేందర్‌ను సోమవారం మండల పరిధిలోని కొత్త వెంకటగిరికి చెందిన దిరిశాల నాగేశ్వరరావు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్త వెంకటగిరి నుండి పొలాలకు వెళ్ళే రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించారని దిరిశాల తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**తల్లాడ, జూన్ 10, ప్రభాతవార్త**

మండల పరిధిలోని అన్నారుగూడెం ఫీడర్‌లో మరమ్మత్తుల దృష్ట్యా మంగళవారం ఉదయం గం.9.00ల నుండి మధ్యాహ్నం గం. 1.00 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్‌శాఖ తల్లాడ ఎఈ రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలోని అన్నారుగూడెం, గోపాలపేట, నరసింహారావుపేట, లక్ష్మీనగర్ గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, కావున వినియోగదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## గుడవర్తిని పరామర్శించిన నున్నా



*నేలకొండపల్లి, జూన్ 10 ప్రభాతవార్త:*

అనాసాగరం గ్రామంకు చెందిన సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు ఇటీవల మార్నింగ్ వాకింగ్ వెళ్ళి ప్రమాదవశాత్తు కాలుజారీ క్రింద పడటంతో కాలు ప్రాక్చర్ అయ్యింది. దీంతో వైద్య చికిత్సలు చేయించుకుని ఆయన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెల్సిన సిపిఎం జిల్లా, మండల నాయకులు, పలువురు జర్నలిస్టులు వెళ్ళి పరామర్శించారు. గాయపడిన గుడవర్తి నాగేశ్వరరావును పరామర్శించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఎం జిల్లా నాయకులు బుగ్గవీటి సరళ, రాయల వెంకటేశ్వరరావు, మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల సిపిఎం నాయకులు మారుతి కొండలరావు, ఎడ్ల తిరుపతిరావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, దండా సూర్యనారాయణ, జిడుగు బ్రహ్మం, నున్నా మధుసూదన్, బొడ్డు మధు, అమిరబోయిన బిక్షం, సామాల మల్లిఖార్జునరావు, నేలకొండపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేగల వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బైరం ప్రసాదరావు, జర్నలిస్టులు అత్తులూరి హనుమంతరావు, మేళ్ళచెరువు వెంకటేశ్వర్లు ఉన్నారు.

## కేంద్ర మంత్రులనఉ కలిసిన భట్టు

*కామేపల్లి, జూన్ 10 ప్రభాతవార్త:*



ప్రధాని నరేంద్ర మోడి క్యాబినెట్‌లో మంత్రులుగా స్థానం పొంది ప్రమాణ స్వీకారం చేసిన కేంద్ర మంత్రులు గంగారపు కిషన్‌రెడ్డి,బండి సంజయ్,బిఎల్ వర్మ,ఎంపిగా గెలుపొందిన ఈటెల రాజేందర్‌ను బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి,మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జ్ భట్టు నాగేశ్వర్‌రావు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా వారికి శాలువా కప్పి సత్కరించారు.పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ ముచ్చటగా మూడో సారి ప్రధానిగా నరేంద్ర మోడి ప్రమాణస్వీకారం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.అనతి కాలంలోనే ఎంపి ఈటెల రాజేందర్ తెలంగాణ రాష్ట్ర పార్టీ అధ్యక్షులుగా నియమితులు కానుండటం కూడా చాలా మంచి పరిణామం అన్నారు.హ్యాట్రిక్ ప్రధాని నరేంద్ర మోడీ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి,సంక్షేమ ఫలాలు అందడంతోపాటు సమ న్యాయం జరుగుతుందని భట్టు నాగేశ్వర్‌రావు అభిప్రాయంను వ్యక్తం చేశారు.

## భక్తి శ్రద్ధలతో హరే రామ నామ జప యజ్ఞం

*రాజాపేట ప్రభాతవార్త:*

గీతా జయంతి ఉత్సవాలు జరిపిన ఏకైక మందిరం, కోరిన కోర్కెలు తీర్చే అతి పురాతన మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సోమవారం రాత్రి భజన, శతకోటి హరే రామ నామ జప యజ్ఞం కార్యక్రమంలో భాగంగా సామూహికంగా అత్యంత భక్తీ శ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో భజన జరిగింది. గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు రాజు, బుడమ సత్యనారాయణ, నాల్ల శేఖర్ పద్మ, ఆడెపు శేఖర్, వినయ్, సాయికిరణ్, శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయ(మఠం) వంశపారంపర్య పూజారి మహంత్ రామేశ్వర్ దాస్ వైష్ణవ్, కటకం లక్ష్మణ్, కటకం ప్రణవి, చిన్నం చంద్రశేఖర్, సోమసాని చంద్రం, నంగునూరు జగదాంబ, బీరు భ్యాగలక్ష్మి, చామకూర అరుణ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసే తీర్థప్రసాదాలను అందజేశారు. రాజాపేటకు చెందిన వేముల సురేషన రమ దంపతులు 30వ వివాహ దినోత్సవ సందర్భంగా ప్రసాద వితరణ చేశారు.

## 13న మూడు మండలాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్

*నేలకొండపల్లి, జూన్ 10 ప్రభాతవార్త:*

ఈనెల 13వ తేదీన నాచేపల్లి గ్రామం నందు గ్రామ యువజన సంఘం ఆధ్వర్యంలో నేలకొండపల్లి, ముదిగొండ, కూసుమంచి మండలాల స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థ బహుమతులుగా రూ.22,222లు, రూ.15,555లు, రూ.11,111లు, రూ.5,555లు అందచేయనున్నారు. అలాగే, బెస్ట్ బ్యాట్స్‌మెన్, బెస్ట్ బౌలర్‌లకు వెయ్యి రూపాయల చొప్పున నగదు బహుమతులను అందచేయనున్నట్లు వారు చెప్పారు. ఈ పోటీలలో పాల్గొనదల్చిన క్రీడాకారులు ఎంట్రీ ఫీజు రూ.వెయ్యి చెల్లించాల్సి ఉంటుందని నిర్వాహకులు చెప్పారు.

## బడి ఈడు కలిగిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి



*కామేపల్లి, జూన్ 10 ప్రభాతవార్త:*

విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కామేపల్లి మండలం గరిడేపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుడిపూడి శ్రీనివాసరావు కోరారు.బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామ వీధుల్లో సోమవారం ర్యాలీ నిర్వహించారు.ఇంటింటా ప్రచారం కూడా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి ఈడు కలిగిన,బడి మానివేసిన పిల్లలందరిని బడిలో చేర్పించాలని కోరారు.పిల్లలు బడిలో ఉండాలని పెద్దలు పనిలో ఉండాలని అన్నారు.బడిబాట కార్యక్రమంను పిల్లలు, వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు,అంగన్‌వాడీ టీచర్ల భాగస్వామ్యంతో నిర్వహించారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అభివృద్ధి పనులను వేగవంతంగా నిర్వహించండి



*కామేపల్లి, జూన్ 10 ప్రభాతవార్త:*

అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అభివృద్ధి పనులను వేగవంతంగా నిర్వహించాలని ఎంపిడివో జి.రవీందర్,ఎంఇవో కొత్తపల్లి వెంకటేశ్వర్లు,నోడల్‌అధికారి నాగేశ్వర్‌రావు,పిఆర్ ఏఈ వాసు కోరారు.కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అభివృద్ధి పనులు,బడిబాట కార్యక్రమం అమలుపై సోమవారం పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,అమ్మ ఆదర్శపాఠశాలల కమిటి చైర్‌పర్సన్‌లతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు.బడిబాటకార్యక్రమంపై ప్రత్యేక ప్రణాళికను రూపొందించి విజయవంతంగా నిర్వహించి బడిఈడు



కల్గిన పిల్లలందర్నీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.అదే విధంగా పాఠశాలల్లోమరమ్మత్తులు,త్రాగునీరు,మూత్రశాలలు,అభివృద్ధి పనులు,విద్యుత్ సదుపాయం తదితర పనులను నిర్దేశించిన గడువు లోపు పూర్తి చేయాలని,పాఠశాలల సమగ్ర అభివృద్ధికి,మెరుగైన మౌళిక సదుపాయాల కల్పనకు పాటుపడాలని అన్నారు.అందరికి విద్య అందరిది బాధ్యత అన్నారు.తొలుత అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేసిన అభివృద్ధి పనులు,సదుపాయాలు,అభివృద్ధిపై సమీక్ష కూడా నిర్వహించారు.ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు పి.జ్యోతి, నిర్మల జ్యోతి,చైర్‌పర్సన్‌లు, ఎంఐసి కో ఆర్డినేటర్ గుగులోత్ బాలాజీ, సిఆర్‌పిలు గుగులోత్ మోహన్, జి.సక్రామ్, ఏ.సూరిబాబు, ఎల్.చందులాల్,సిసివో శ్రీను తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## నారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించిన నామా



*నేలకొండపల్లి, జూన్ 10 ప్రభాతవార్త:*

ఇటీవల ముజ్జుగూడెం గ్రామంకు చెందిన పుచ్చకాయల నారాయణ మృతి చెందారు. పుచ్చకాయల నారాయణ దశ,దిన కార్యక్రమంలో సోమవారం ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యుడు నామా నాగేశ్వరరావు పాల్గొని సంతాపం తెలిపారు. పుచ్చకాయల నారాయణ చిత్రపటంకు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడు నారాయణ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, బాణాల వెంకటేశ్వర్లు, సోషల్ మీడియా అధ్యక్షుడు మాదాసుఆదాం పాల్గొన్నారు.

## బిక్షం కుటుంబాన్ని పరామర్శించిన ఉన్నం



*నేలకొండపల్లి, జూన్ 10 ప్రభాతవార్త:*

సుర్దేపల్లి గ్రామంకు చెందిన బిఆర్ఎస్ నాయకుడు తోళ్ళ వీరబాబు పితృవియోగంకు గురైనారు. తోళ్ళ వీరబాబు తండ్రి తోళ్ళ బిక్షం మృతదేహన్ని సోమవారం నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య సందర్శించి నివాళులు అర్పించారు. మృతుడు తోళ్ళ బిక్షం కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు కోటి సైదారెడ్డి, బిఆర్ ఎస్ జిల్లా నాయకుడు మరికంటి రేణుబాబు, సోషల్ మీడియా అధ్యక్షుడు మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన నున్నా



*నేలకొండపల్లి, జూన్ 10 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి పట్టణ సిపిఎం కార్యదర్శి మందడపు మురళీకృష్ణ కుమార్తె, అల్లుడు నర్మద, వినీత్‌సాయిల కుమారుడి బారసాల నామకరణంకు సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బుగ్గవీటి సరళ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల సిపిఎం నాయకులు రచ్చ నర్సింహరావు, ఏటుకూరి రామారావు, అమిరబోయిన భిక్షమయ్య, బెల్లం లక్ష్మి, సైదమ్మ, మండల కాంగ్రెస్ నాయకులు వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, వేగినాటి లక్ష్మీనర్సయ్య, దోసపాటి చంద్రశేఖర్ చిన్నారిని ఆశీర్వదించారు.

# ఈ దిగుమతులకు హేతుబద్ధత ఉన్నదా

**78లక్షల పామాయిల్ విత్తనాల నేపథ్యాన్ని గమనించాలి**

**అత్యల్ప కాలపరిమితి డెలివరి దేనికి సంకేతం**

**గతంలో రెండేళ్లు పట్టేది కదా**

**ప్రక్రియలో వేగం పెరిగినా నాణ్యత మాటేమిటి**

**వ్యవస్థని దార్లో పెట్టేందుకు కొత్త ఎండి కసరత్తు**

**అక్రమాలను సహించబోనంటూ హెచ్చరికలు**

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

తెలంగాణా ఆయిల్‌ఫెడ్ విభాగం విదేశాలనుంచి దిగుమతి చేసుకున్న ఆయిల్‌పాం సీడ్‌లింగ్స్ (విత్తనాలు) నేపథ్యం ఆలోచింపచేసేదిగా ఉంది. 2021-2022, 2022-2023 ఆర్థిక సంవత్సరాల్లో ఏకంగా 78లక్షల47వేల500 మొలకల్ని మనం వివిధ దేశాలనుంచి తెచ్చుకున్నాం. ఇందుకుగానూ గరిష్ఠంగా రూ.100 కోట్ల దాకా ఖర్చయినట్లు తెలుస్తుండగా, దీన్ని ఫెడరేషన్ వారు ఎక్కడా ధృవీకరించలేదు. ఇంతకీ చెప్పొచ్చేదేంటంటే స్ప్రౌట్స్ కోసం మనమెలాగూ విదేశాలమీదనే ఆధారపడాలి. ఐతే మనకు ఎన్ని లక్షలు అవసరమో, వాటిని ఏయే దేశాలు సరఫరా చేయగలవో, ఇందులో నాణ్యత ప్రాధాన్యతగా మనం ఆర్డర్లివ్వడం, ఆమేరకు ఆ దేశాలు మనకు సరుకు డెలివరీ ఇవ్వడం ఈ ప్రాసెస్ అంతాకూడా గరిష్ఠంగా ఏణ్ణర్ధం నుంచి రెండేళ్ళ సమయం తీసుకునేది. 2012 లో ఫెడరేషన్ సీడ్‌లింగ్స్ కోసం ఆర్డరిస్తే మనకు 2014లో వాళ్ళు డెలివరీ ఇచ్చిన ఉదాహరణ కళ్ళముందు కదలాడుతున్నది. ఈమధ్యలో జరగాల్సిన సమస్త అధికారిక సాంకేతిక తంతు సుదీర్ఘంగా ఉన్నందున, ఆలస్యం అనివార్యం. అదంతా పూర్తయినప్పుడు మాత్రమే మనకు నాణ్యమైన మొలకలు దిగుమతి అవుతాయనేది ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఐతే పైన పేర్కొన్న రెండు ఆర్థిక సంవత్సరాల్లో ఇంపోర్ట్ కాబడిన సీడ్‌లింగ్స్ విషయంలో అతి తక్కువ సమయంలోనే విదేశాలనుంచి సరుకు వచ్చేసింది. కనిష్ఠంగా కేవలం రెండు మాసాల నుంచి గరిష్ఠంగా 15 నెల్ల సమయాన్ని తీసుకున్నారు. మనం మనకు కావాల్సిన సరుకుని వాళ్లకి ఆర్డరిచ్చి, క్వారెంటైన్ పరీక్షలు వగైరా పూర్తయి నాణ్యమైన మొలకలు దిగుమతి కావాలంటే ఖచ్చితంగా నిర్ణీతనిర్దేశిత సమయం పడుతుంది. ఇలా ఆర్డర్ ఇవ్వగానే అలా వచ్చేయడానికి ఇది ధమ్ బిర్యాని కాదు. ఇంత పెద్దమొత్తంలో రూ.కోట్లు ఖర్చుచేసి తెచ్చుకున్న రైతులందరి కష్టాన్ని గురించి చర్చించుకోవడం అవసరం. అందువల్ల ఏ దేశానికి మన ఫెడరేషన్ ఎప్పు డు, ఎన్ని లక్షల సీడ్‌లింగ్స్ ఆర్డరిచ్చింది, అవెప్పుడు మనకు అందించారు, ఈ మధ్యలోని సమయం ఎన్ని మాసాలు అనే విషయాలను పరిశీలిద్దాం.





### అత్యల్పంగా రెండు మాసాల్లోనే దిగుమతి

ఎఎస్‌డి కోస్టారికా కంపెనీకి 01.03.2021-30.03.2021 తేదీల్లోను, థాయ్‌ల్యాండ్, ఇండోనేషియా దేశాల్లోని సెయిమ్‌ఎలైట్ కి 30.03.2021 తేదీన, మలేషియా ఎఫ్‌జివికి 31.03.2021 తేదీన టిఎస్ ఆయిల్‌ఫెడ్ వారు సీడ్‌లింగ్స్ కావాలని ఆర్డర్ ప్లేస్ చేశారు. కాగా 11.05.2021 తేదీన అంటే కేవలం రెండు మాసాల వ్యవధిలోపే తొలిసారిగా 11.05.2021 న లక్ష సీడ్‌లింగ్స్ మనకు రానేవచ్చాయి. సాంకేతికంగా ఇది పద్ధతి ఎలా అవుతుందనే ప్రశ్న ఉత్పన్నమవుతున్నది. ఎందుకంటే మనకు ఏరకం కావాలో విదేశాలకు ముందే తెలిసే అవకాశం ఉండదు. అందువల్ల ఆ కంపెనీలు మొలకలు, విత్తనాలు సిద్ధం చేసి ఉంచుకోరు. ఒకవేళ ఆర్డర్ రాకపోతే వాళ్లకి నష్టం కదా. సరే దీన్ని కాసేపు పక్కన పెట్టి తత్తిమా తేదీలు పరిశీలిద్దాం. 07.08.2021నుంచి 17.08.2021 తేదీల మధ్యన 350000 (ఐదుమాసాల వ్యవధి), 11.09.2021 నుంచి 30.09.2021 మధ్యన 450000 (ఆరుమాసాలు), 13.10.2021 నుంచి24.10.2021 మధ్యన 7లక్షలు (7మాసాల వ్యవధి), 02.11.2021 నుంచి 18.11.2021 తేదీల్లో 5లక్షల (8మాసాలు) సీడ్‌లింగ్స్ విదేశాలనుంచి మనం డెలివరీ తీసుకోగా, 9నుంచి15 మాసాల కాలపరిమితిలో 7 విడతల్లో 30లక్షల 70వేల మొలకల్ని మనం ఇంపోర్ట్ చేసుకోవడం జరిగింది. మొత్తం 51లక్షల 70వేల సీడ్‌లింగ్స్ అన్నమాట. ఇది 2021-2022 ఆర్థిక సంవత్సర వివరాలు కాగా 2022-2023 కి సంబంధించి కూడా చూద్దాం. ఎఫ్‌జివి మలేషియాకి 03.11.2021, ఎఎస్‌డి కోస్టారికాకు 05.11.2021, థాయ్‌ఇండోనేషియాల్లోని సెయిమ్ ఎలైట్‌కి 05.11.2021. ఐఓపిఆర్ఐ(ఇండోనేషియా) 27.12.2021 తేదీన ఆర్డర్ ప్లేస్ అయింది. కాగా కనిష్ఠంగా ఐదు మాసాల వ్యవధిలో అంటే 27.05.2022 తేదీన తొలిగా 104000 మొలకలు దిగుమతి అయ్యాయి. అలానే 6నుంచి11 మాసాల వ్యవధిలో 25లక్షల77వేల100 సీడ్‌లింగ్స్ ని మన రాష్ట్రానికి చేరాయి. మొత్తం 78లక్షల47వేల500. అతి తక్కువ సమయంలోనే ఇలా వాళ్ళు మనకు సప్లయ్ చేయడమనేది సాంకేతికంగా సరికాదనే వాదనలు న్నాయి. ఈ ప్రక్రియకు సంబంధించి కనీసం 12మా సాలైనా పూర్తికావాలని అందుకు టెక్నికల్ ప్రాసెస్‌ని కూడా ప్రభాతవార్త ఇంతకుముందే వివరించడం జరిగింది. కాకపోతే పూర్వంలా ఏణ్ణర్ధం రెండేళ్ళు పట్టకపోయినా, మినిమమ్ ఐదుమాసాలైనా ఆగాలని నిపుణులు చెబుతున్నారు. మరి ఈ డాటాని గమనిస్తే పెద్దమొత్తంలో అంతకు తక్కువ సమయంలోనే దిగుమతి అయినట్లు తెలుస్తున్నది. దీంతో ఆశించిన నాణ్యత సీడ్‌లింగ్స్‌లో దక్కుతుందా లేదా అనే అనుమానాలు సహజంగానే కలుగుతాయి కదా. అనేక ప్రాంతాల్లో ఎదురవుతున్న "ఆఫ్‌టైప్" సంక్షోభానికీ ఈ అత్యల్ప కాలపరిమితికి ఎవరైనా లింకుపెట్టి ఆరోపణలు చేస్తే ఫెడరేషన్ బాధ్యతగా జవాబులు చెప్పాల్సిందే. ఇదే అంశానికి సంబంధించి మరింత సాంకేతికతలు జోడించి మరిన్ని అంశాలను వెలుగులోకి తేవడం జరుగుతుంది. ఇదిలా ఉండగా ఎండి అశోక్‌రెడ్డి మాత్రం ఎలాంటి అక్రమాన్నీ సహించనని హెచ్చరించడం, ప్రత్యేకంగా మొక్కల నాణ్యత విషయంలో నర్సరీల నిర్వహణపై ప్రత్యేక దృష్టిపెట్టడంతో యంత్రాంగం పరుగులు పెడుతున్నది.

# గ్రీవెన్స్‌డే దరఖాస్తులపై సత్వర పరిష్కార చర్యలు చూపాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్యప్రసాద్



**ఖమ్మం, జూన్ 10, ప్రభాతవార్త:**

గ్రీవెన్స్‌డే లో అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి సత్వర పరిష్కార చర్యలు చూపాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్ డి.మదుసూదన్ నాయక్‌తో కలిసి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించి తగు చర్య నిమిత్తం సంబంధిత అధికారులకు పార్వార్డ్ చేశారు. ఈ సందర్భంగా తిరుమలాయపాలెం మండలం గ్రామం నుండి నేలమలి ఏసుబాబు, తనకు సర్వేనెంబర్ 133/5లో గల 0.20ఎకరాల భూమిని వేరే వ్యక్తి అక్రమించుకున్నారని న్యాయం చేయగలందులకు కోరగా మండల తహాశీల్దార్‌ను తగు చర్యకై ఆదేశించారు. వేంసూరు మండలం ఎర్రగుంటపాడు నుండి వాసం లక్ష్మయ్య తనకు 2ఎకరాల భూమికి పాస్‌పుస్తకం ఉన్నట్లు అట్టి భూమి సర్వేకు దరఖాస్తు చేసినట్లు సర్వే చేయించగలందులకు కోరగా, సర్వే అండ్ ల్యాండ్ ఏడిని తగు చర్యలకై ఆదేశించారు. ఎర్రుపాలెం మండలం మామునూరు మత్స్యపారిశ్రామిక సహకార సంఘంలో తమకు వృత్తి నైపుణ్య పరీక్షలు నిర్వహించి సభ్యత్వం ఇప్పించగలందులకు కోరగా జిల్లా మృత్యశాఖ ఏడిని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ అన్నారు. శ్రీరామ్ నగర్ ఖమ్మంకు చెందిన కొత్తపల్లి శ్రీనివాసరావు తనకు చింతకాని మండలం పాతర్లపాడులో సర్వేనెంలు 19, 19/ఇలో 2.04కుంటల భూమి ఉన్నట్లు పట్టాదారు కాలంలో అనుభవదారుని కాలంలో తన తండ్రి పేరుకు బదులుగా ఇతరుల పేర్లు ఉన్నట్లు ఇట్టి నమోదును సవరించవలసిందిగా కోరగా తహాశీల్దార్‌కు తగు చర్యకై ఆదేశించారు. సత్తుపల్లి నుండి పఠాన్‌పాష తనకు పక్షవాతం వచ్చి కాలు చేయి పనిచేయక ఇబ్బందులు పడుతున్నట్లు తనకు వికలాంగుల పెన్షన్ ఇప్పించగలందులకు కోరగా డిఆర్డీవోని తగుచర్యకై ఆదేశించారు. పాల్వంచ నుండి ఎండి అమీనా బేగం తన కుమారుడు తన భర్త ఉద్యోగం తీసుకున్నారని తనను చూసుకుంటానని చెప్పిననూ తనను పట్టించుకోవడం లేదని, తన కుమారుని వేతనం నుండి సగం వేతనం ఇప్పించగలందులకు కోరగా, ఆర్డీవోను తగు చర్యకై ఆదేశించారు. శ్రీరామ్‌నగర్ రోడ్ నెం.9 నుండి బత్తుల వెంకటేశ్వర్లు, ధంసలాపురం సర్వే నెం.55ఈ, 55ఉ, 55ఊ, 55రు, 55రూ, 55లు, 55లూ గల వెంచర్‌లకు లే అవుట్ పర్మిషన్ ఉన్నది, లేనిది తెలియజేసి డాక్యుమెంట్లు ఇప్పించగలందులకు కోరగా డిపిఓను తగుచర్యకై ఆదేశించారు. ఖమ్మం రూరల్ మండలం పెద్దతండ నుండి బి.సత్యనారాయణ, మున్నేరు బ్రిడ్జి నుండి పెద్దతండ వరకు వీధి దీపాల ఏర్పాటుకు కోరగా ఖమ్మం రూరల్ మండల అభివృద్ధి అధికారికి తగుచర్యకై అదనపు కలెక్టర్ ఆదేశించారు. అనంతరం అదనపు కలెక్టర్‌లు పెండింగ్ గ్రీవెన్స్ దరఖాస్తులపై సమీక్షించి వెంటనే పరిష్కరించాలని జిల్లా అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఖమ్మం రెవిన్యూ డివిజనల్ అధికారి జి.గణేష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి సీతక్క అధికారులకు ఆదేశాలు

**ఖమ్మం,జూన్ 10, ప్రభాతవార్త:**



వర్షాకాలంలో సీజనల్ వ్యాదులు ప్రబలకుండా అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీజనల్ వ్యాదుల పట్ల వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మంత్రి హైద్రాబాద్ నుండి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైనందున వర్షాలు వరదల వలన నష్టం కలగకుండా ముందస్తుగా శిథిలమైన కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లను గుర్తించి వెంటనే కూల్చివేయాలని, లోతట్టు ప్రాంతాలను గుర్తించి వరదల దాటిన నివాస గృహాలు మునిగిపోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. వాతావరణంలో వచ్చిన మార్పుల వలన సీజన్ వ్యాదులు ప్రబలే ప్రమాదం ఉన్నందున త్రాగునీరు కలుషితం కాకుండా చూసుకోవాలని, లీకేజిలను గుర్తించి మరమ్మత్తులు చేపట్టాలని అన్నారు. మంచినీటి ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్ ద్వారా శుభ్రపర్చాలని పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించి చెత్త కుప్పలను మురికికాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సీజన్ వ్యాదులైన డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా వంటి వ్యాదులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్, జిల్లా పరిషత్ సిఈవో ఎస్.వినోద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య, అధికారులు పాల్గొన్నారు.